తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
22 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 102
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## కాశ్మీర్‌లో మూడు
# కుటుంబాల పెత్తనం

- వారికి బుద్ధి చెప్పాల్సిన సమయమిదే
- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

శ్రీనగర్,
జమ్మూలో మూడు కుటుంబాలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం హింసను ప్రేరేపించాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆగ్రహం వ్యక్తంచేశారు. కాబట్టి ఆ మూడు పార్టీల కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ వారసత్వ రాజకీయాలకు ముగింపు -మిగతా 2 లో



## జమిలి ఎన్నికలను
# అడ్డుకుంటాం



- జమిలి ముసుగులో దేశాన్ని కబళించే కుట్ర
- ఏచూరి ఉండివుంటే ఇలంటి వాటిపై పోరాడేవారు
- ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది
- సీతారాం ఏచూరి సంస్మరణ సభలో సీఎం రేవంత్

హైదరాబాద్,
జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబలించాలని బీజేపీ చూస్తోందని.. ఇలాంటి సమయంలో సీతారం ఏచూరి లేకపోవడం దేశానికే తీరని లోటు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రాల మధ్య ఐక్యత దెబ్బతీసే కుట్ర జమిలి ఎన్నికల రూపంలో ఇప్పుడు జరుగుతుందని ఆయన చెప్పుకొచ్చారు.
-మిగతా 2 లో




## ఢిల్లీ సీఎంగా
# అతిశీ ప్రమాణం

న్యూఢిల్లీ,
దేశ రాజధాని ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిశీ శనివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. దేశ రాజధానికి 8వ యువ ముఖ్యమంత్రి ఆమెనే కావడం విశేషం. అతిషితోపాటు కేబినెట్‌లో కొత్త ముఖాలకు చోటిచ్చారు. -మిగతా 2 లో

## అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ
# సీతారాం ఏచూరీ

- నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా నడిచిన కమ్యూనిస్ట్
- ఏచూరీతో మాబంధం రక్త సంబంధం
- రవీంద్రభారతి సంస్మరణలో పాల్గొన్న కేటీఆర్






హైదరాబాద్,
అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ అని బిఆర్ఎస్ నేతల కెటిఆర్ పేర్కొన్నారు. ఓట్ల రాజకీయంలో వెనుకబడినా.. తాము ప్రజల కోసం పోరాటంలో ముందున్నామని చాటిచెప్పిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కేటీఆర్ అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో కేటీఆర్ సంచలన కామెంట్స్ -మిగతా 2 లో



## అమృత్ టెండర్లపై
# కేటీఆర్ దుష్ప్రచారం

- నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా
- లేకుంటే కేటీఆర్ రాజీనామా చేస్తారా
- కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేస్తా
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్,
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రూ. 8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే నేను -మిగతా 2 లో



# కల్తీ నెయ్యితో తిరుమల అపవిత్రం

- ఆలయ సంప్రోక్షణకు టీటీడి నిర్ణయం
- 23 నుంచి 25 వరకు శాంతియాగం నిర్వహణ
- వేదపండితులు, రుత్వికులతో శ్రీవారికి ప్రత్యేక పూజలు

తిరుమల,
కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరుడి మహా ప్రసాదమైన లడ్డూలో కల్తీ నెయ్యి వాడిన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆలయాన్ని సంప్రోక్షణ చేయాలని ఇప్పటికే నిర్ణయించిన టీటీడీ ఆ క్రతువులో భాగంగా తొలుత మహా శాంతియాగాన్ని నిర్వహించాలని శనివారం నిర్ణయించింది. మూడు రోజులపాటు ఈ క్రతువు నిర్వహించ నున్నారు. సెప్టెంబర్ 23 నుంచి 25 వరకు శాంతియాగాన్ని జరపనున్నారు. వేదపండితులు,
-మిగతా 2 లో



# కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలు

## కోకాపేటలో అక్రమ కట్టడాల కూల్చివేత

హైదరాబాద్, హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. నగర శివారులోని నార్సింగి మున్సిపాలిటీలో గండిపేట మండల రెవెన్యూ అధికారులు, నార్సింగి మున్సిపాలిటీ అధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించారు. కోకాపేట్‌లో సర్వే నంబర్ 147లో కొందరు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా
-మిగతా 2 లో

# 28న హైదరాబాద్ పర్యటనకు రాష్ట్రపతి

- నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొననున్న ముర్ము
- రాష్ట్రపతి రాకతో ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ సమీక్ష



హైదరాబాద్,
ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. ముర్ము తన ఒకరోజు పర్యటన సందర్భంగా
-మిగతా 2 లో



# కాశ్మీర్‌లో మూడు కుటుంబాల పెత్తనం

(మొదటి తరువాయి)

పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఎన్నికలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్మూలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు. 1990ల్లో ల్లో ఇక్కడి సోదరులు ధైర్యసాహసాలతో బు÷-లలెట్లను ఎదుర్కొన్నారు. 1947 నుంచి పాకిస్థాన్‌తో జరుగుతున్న ప్రతీ యుద్ధంలో సైనికులు జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్నారని అమిత్‌షా సైనికుల త్యాగాలను కీర్తించారు. కేంద్రప్రభుత్వం ఇప్పుడు కశ్మీర్ యువత చేతుల నుంచి తుపాకులు, రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్‌టాప్‌లు పట్టుకునేలా చేస్తోందని ప్రశంసించారు. త్వరలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇక్కడి పాలకులు పాకిస్థాన్‌ను చూసి భయపడేవారు. కానీ ఇప్పుడు మోదీని చూసి పాకిస్థాన్ భయపడుతోంది. భారత్ పైకి వస్తే ప్రధాని తగిన సమాధానం ఇస్తారని వారికి తెలుసు. అందుకే దేశ సరిహద్దుల్లో కాల్పులు తగ్గుముఖం పట్టాయని షా అన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ నిర్వహించగా.. రెండో దశ సెప్టెంబరు 25న, చివరిదశ అక్టోబర్ 1న జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న వెల్లడిస్తారు. జమ్మూకశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ తొలివిడత ఎన్నికల్లో భారీగా ఓటింగ్ శాతం నమోదవడంపై హర్షం వ్యక్తంచేశారు. 'ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువమంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలని మోదీ పిలుపునిచ్చారు.

# జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం

(మొదటి తరువాయి)

యూనియన్ ఆఫ్ స్టేట్స్ స్పిరిట్ ను దెబ్బతీసేందుకే బీజేపీ ఈ ఎన్నికల కుట్ర చేస్తోందన్నారు. జమిలి ఎన్నికలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇలాంటి ప్రజాస్వామిక వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేయడానికి సీతారాం లేకపోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. రవీంద్రభారతిలో శనివారం జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. చనిపోయాక కూడా ప్రజలకు ఉపయోగపడ్డ గొప్ప నేత సీతారం ఏచూరి అని కొనియాడారు. కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశలోనే రాజకీయాల్లో అడుగుపెట్టిన సీతారాం ఏచూరి దాదాపు నాలుగు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఏచూరి సేవలు మరువలేనివని, దేశంలో అందరికీ సుపరిచితులయ్యారని చెప్పారు. సీతారాం ఏచూరి లోటు పూడ్చలేనిదని సిఎం అన్నారు. దేశంలో ఏచూరి లాంటి వ్యక్తులు చాలా అరుదు అని గుర్తుచేశారు. రైట్ టూ ఇన్ఫర్మెషన్ యాక్ట్ తీసుకురావడంలో ఆయన కృషి గొప్పదని వివరించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో కమ్యూనిస్టుల పాత్ర చాలా కీలకమన్నారు.



ఉపాధి హామి, ఆహార భద్రత పథకాలు కమ్యూనిస్టుల ఆలోచనలతోనే వచ్చాయన్నారు. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని ఈ రోజుల్లో సీతారాం ఏచూరి ఒకే పార్టీలో ఉన్నారని... ఉన్నత కుటుంబంలో పుట్టి.. అణగారిన వర్గాల వారి కోసం సీతారాం ఏచూరి పోరాడారని అన్నారు. సీతారాం ఏచూరి జీవితం యువనాయకులకు ఆదర్శమని అన్నారు. ఈ సభలో ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తాను,సీతారాం జేఎన్ యూలో చదువుకున్నామని ..అక్కడే వారితో పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఇందిరాగాంధీ యూనివర్శిటీకి వీసీ గా ఉన్నారని.. ఆమె రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చామన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసి.. ఎత్తివేసిన తరువాత కాలేజీలో చేరామన్నారు. ఏచూరికి హైదరాబాద్ లోనే వామపక్ష భావాలు ఉండేవని.. ఆయన మూడుసార్లు జేఎన్‌యూ అధ్యక్షులుగా పనిచశారని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. క్యాంపస్ లో విద్యార్యుల అణచివేత ఉండొద్దని పోరాటం చేశారు సెక్యూలర్ ప్రజాస్వామిక విలువలు కాపాడటానికి అన్ని పార్టీలను ఏకం చేయడానికి ఏచూరి ఎంతో కృషి చేశారని తెలిపారు. తేడాలు పక్కనపెట్టి దేశాన్ని కాపాడుకోవడమే ఏచూరికిచ్చే నివాళి అని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘువులు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం ప్రమాదంలో ఉన్నాయని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరుగుతుందని హెచ్చరించారు. ఈ నాలుగు విషయాలు ఏచూరి మన ముందు నిర్దేశిరచిన లక్ష్యాలు అని చెప్పారు. తేడాలను పక్కనపెట్టి దేశాన్ని కాపాడుకోవడమే మన ఏచూరికి ఇచ్చే నివాళులు అని అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ శనివారం రవీంద్రభారతిలో సీపీఎం

రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీతారాం ఏచూరికి నివాళి అర్పించారు.

# అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ

(మొదటి తరువాయి)

చేశారు. సీతారాం ఏచూరి గొప్పదనాన్ని కీర్తించారు. ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డలుగా ఏచూరీతో మాబంధం రక్త సంబంధం అని అన్నారు. నమ్మిన సిద్ధాంత కోసం ఆఖరి వరకు పోరాడిన ఏచూరీ జీవితం తమ లాంటి వారికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఎప్పుడు కండువా మార్చుతారో తెలియని కాలంలో సీతారాం ఏచూరి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఫిరాయింపుల కాలంలో పదవుల కోసం కాకుండా.. సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కీర్తించారు. తిట్లు, బూతులు చలామణి అవుతోన్న ప్రస్తుత రాజకీయాల్లో ఏచూరీ రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న కుటుంబంలో పుట్టినప్పటకీ.. ప్రజల కష్టం తెలిసిన వ్యక్తి ఏచూరీ అని.. ఇందిరా గాంధీని రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఏకైక వ్యక్తి అన్నారు. దీన్ని బట్టే సీతారం ఏచూరీ గుండె ధైర్యం ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రశ్నించటమే ప్రజాస్వామ్యం అని నమ్మిన వ్యక్తి ఏచూరీ అని కీర్తించారు. రవీంద్ర భారతిలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభ జరిగింది. ఈ సంస్మరణ సభకు కేటీఆర్, కోదండరాం, తమ్మినేని వీరభద్రం, బీవీ రాఘవులు, మోహన్ కందా, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికాసేపట్లో ఈ సమావేశానికి హాజరవనుండగా.. కేటీఆర్ తన ప్రసంగం ముగిసిన వెంటనే సభ నుంచి వెళ్లిపోయారు. పదవుల చుట్టూ పరిభ్రమించే ఈనాటి రాజకీయాల్లో స్థిరంగా, సిద్ధాంతం కోసం నిలబడ్డ నాయకుడు సీతారాం ఏచూరి కేటీఆర్ తెలిపారు. ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కామ్రేడ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం సీతారాం ఏచూరిని ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు. ఓట్ల రాజకీయం వేరు.. ప్రజల రాజకీయం వేరు. మేం ఓట్ల రాజకీయంలో వెనుకబడ్డ ప్రజల కోసం పోరాటంలో మాత్రం ముందున్నాం.. ప్రజల మనసుల్లో ఉన్నామని ఏచూరి చెప్పిన మాట గుర్తుంది. నాయకులుగా, పాలకులుగా ఉండి పోరాడాలంటే తెలియని వారు ఎందరో ఉండొచ్చు. ప్రజలను ఓటు బ్యాంకుగా చూసేవారు మరెందరో ఉన్నారు. కానీ ఉన్నత చదువులు చదువుకున్న ఓ కుటుంబంలో పుట్టి అణగారిన వర్గాల కోసం ప్రశ్నించే గొంతుకగా ఎదిగిన గొప్ప వ్యక్తిత్వం ఏచూరిది. అది చాలా గొప్ప విషయం. పోరాటాల నుంచి వచ్చిన నాయకులకు ప్రజల కష్టం, నష్టం తెలుస్తుందంటారు.. అలాంటి వారిలో ఏచూరి ఒక్కరే అని బలంగా నమ్ముతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కల్తీ నెయ్యితో తిరుమల అపవిత్రం

(మొదటి తరువాయి)

రుత్వికుల నడుమ శ్రీ వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తారు. తిరుమల శ్రీవారి వారి లడ్డూలో వాడకూడని పదార్థాలను వినియోగించిన నేపథ్యంలో లడ్డూలు తయారు చేసే పోటుతో పాటు, నెయ్యి భద్రపరిచిన ప్రదేశాలను సంప్రోక్షణ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. టీటీడీ ఈవో, అధికారులతో శుక్రవారం రెండుసార్లు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనికి ముందు.. గత వైసీపీ హయాంలో శ్రీవారి లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.



లడ్డూ తయారీ విషయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవో శ్యామలరావును సీఎం ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చలు జరుపుతామని ప్రకటించారు. భక్తుల విశ్వాసాలను, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని హామీ ఇచ్చారు. తిరుమల సంప్రోక్షణకు సంబంధించిన విధివిధానాలు తెలియజేసేలా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం దృష్టి పెట్టింది.

# ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణం

(మొదటి తరువాయి)

నూతన మంత్రులుగా సౌరభ్ భరద్వాజ్, కైలాష్ గహ్లోత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేష్ అహ్లావత్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోదియా, ఆప్ నేతలు హాజరయ్యారు. షీలాదీక్షిత్, సుష్మాస్వరాజ్ తరవాత అతిషి ఢిల్లీ మూడో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.

# అమృత్ టెండర్లపై కేటీఆర్ దుష్ప్రచారం

(మొదటి తరువాయి)

రాజీనామాకు సిద్ధం. నిరూపించలేకపోతే కేటీఆర్ రాజీనామా చేస్తారా? అని సవాల్ చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.8,888 కోట్ల టెండర్లు ఎవరు దక్కించుకున్నారో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. టెండర్లను గత ప్రభుత్వమే రూ.3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలుగా పిలిచిందని వివరించారు. పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే గత ప్రభుత్వం ఈ టెండర్లను కట్టబెట్టిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కేవలం రూ.3,516 కోట్ల పనులకే టెండర్లు పిలిచింది. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పేరు మీద రూ.39వేల కోట్ల ప్రజాధనం లూటీ చేశారు. విమర్శనాత్మకంగా ఉండే విమర్శలు చేయాలని కేటీఆర్‌కు సూచిస్తున్నట్లు వెల్లడించారు. ఆధారాలతో కూడిన విమర్శలు చేయాలి. ఖమ్మంలో నాపై పోటీ చేసిన ఉపేందర్‌రెడ్డి అల్లుడు సృజన్‌రెడ్డి ఒకటి దక్కించుకున్నారు. టెండర్లు వేయొద్దని ఏ కంపెనీని కూడా ప్రభుత్వంలోని పెద్దలు బెదిరించలేదు. మేం పిలిచిన రీ టెండర్లలో గతంకంటే రూ.54 కోట్లు తక్కువకే బిడ్లు వచ్చాయని మంత్రి పొంగులేటి వివరించారు.కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేస్తామన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అమృత్ పథకంలో రూ.8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. ఒక వేళ కేటీఆర్ తన ఆరోపణలను నిరూపించకపోతే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. తన సవాల్ ను కేటీఆర్ స్వీకరిస్తే సెప్టెంబర్ 22న ఉదయం ఎక్కడికైనా వస్తానన్నారు. స్పీకర్ ఫార్మాట్లో ఇద్దరం రాజీనామా చేద్దాం అంటూ కేటీఆర్ కు సవాల్ విసిరారు పొంగులేటి. టెండర్లను గత సర్కారే 3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలు పిలిచిందన్నారు పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే టెండర్లను కట్టబెట్టిందన్నారు.

## కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలు

(మొదటి తరువాయి)

నిర్మించారు. దీంతో అధికారులు జేసీబీల సహాయంతో అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపట్టారు. మరోపక్క నార్సింగి మున్సిపాలిటీలోని అక్రమంగా నిర్మించిన భవనాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. భవనానికి జి ప్లస్ 2 అనుమతులు తీసుకున్న వ్యక్తి జి ప్లస్ 5 నిర్మాణం చేపట్టాడు. అంటే 3 అంతస్తులు అదనంగా నిర్మించాడు. దీంతో భారీబందోబస్తు నడుమ అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని గండిపేట్ తహసీల్దారు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మరోవైపు బాధితులు మాత్రం అన్ని అనుమతులు తీసుకున్న తర్వాత డోర్ నంబర్,విద్యుత్ మీటర్లు పొందామని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టు పక్కల పెద్ద పెద్ద భవనాలు నిర్మాణం చేపట్టినా వాటిని కూల్చివేయకుండా నిరుపేదలైన తమ ఇళ్లను మాత్రమే కూల్చివేశారంటూ బాధితులు ఆందోళనకు దిగారు.

# 28న హైదరాబాద్ పర్యటనకు రాష్ట్రపతి

(మొదటి తరువాయి)



నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతారని ఆమె తెలియజేశారు. అనంతరం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభిస్తారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా, రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖను ఆదేశించారు.డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజ్గ్ ÷ర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి, సీఎండీ టీఎస్‌పీడీసీఎల్ ముషారఫ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు..

**-చిత్ర పటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు...**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో తొలి తరం తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం)లో ఆయన సేవలను గుర్తు చేసుకొని కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్వరాష్ట్రం కోసం తన జీవితాన్ని ధారపోసిన ఆయన త్యాగనిరతి తొలి,మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆయన పాత్ర మరవలేనిదని అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఏ. నాగరాజు ,రావుల సదానందం, నెక్కొండ కిషన్ సీనియర్ నాయకులు దేవన విష్ణు వర్ధన్ రెడ్డి, కొలిపాక సతీష్, షేక్ అమర్, మండల సమ్మయ్య,, బంక సంపత్ , నాయిని లక్ష్మా రెడ్డి, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, మొహమ్మద్ జాఫర్, సింగారపు రవి ప్రసాద్,వల్లాపు రమేష్, తడక సుమన్ గౌడ్,,బోనగని యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**-పద్మశాలి అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పొపా) అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు..**



**తరంగాలు ప్రతినిధి/జనగామ:**
జనగామ జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేయాలని పద్మశాలి అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పొపా) అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు,పద్మశాలి కళ్యాణ మండపం నిర్మాణ కమిటీ చైర్మన్ కె ఎల్ ఎన్ స్వామి కోరారు. జనగామ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతిష్ నేత అధ్యర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పద్మశాలి అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పొపా) అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, పద్మశాలి కళ్యాణ మండపం నిర్మాణ కమిటీ చైర్మన్ కె ఎల్ ఎన్ స్వామి,భారత టీ.సి సొసైటి అధ్యక్షులు గుర్రం నాగరాజు హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీని దేశంలో నే బాపుజి అన్ని గౌరవం దక్కిన రెండోవ వ్యక్తిగా గుర్తింపు లభించిందన్నారు. అలాంటి వ్యక్తి మన పద్మశాలి ముద్దుబిడ్డ కావడం గర్వించాల్సిన విషయం అని అన్నారు. ఆయన సమాజానికి ఎంతో నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ లోను పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యము వచ్చి అందరు ఆనందో ఉత్సవాలలో పాల్గొంటున్న తెలంగాణ లో నిజాము కాలంలో నిత్య అకృతలను చూసి విమోచనోద్యమంలో పోరాడినటువంటి వ్యక్తి మన పద్మశాలి ముద్దుబిడ్డ కావడం మనకు గర్వకారణం అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు మీద యూనివర్సిటీ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా చేనేత కార్మికులకు చేనేత చేయూత పథకం పున ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ పోపా ఉపాధ్యక్షులు ఏల జనార్ధన్,కార్యదర్శులు మాదాసు ఎల్లయ్య,నల్ల ఆంజనేయులు,పద్మశాలి కళ్యాణ మండప నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు మచ్చ బాల నర్సయ్య,భోగ రాందయాకర్,కళ్యాణ మండప నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి కందుల సురేందర్, చేరిపల్లి శ్రీహరి, మంగళంపల్లి జనార్దన్, ఎనగందుల కృష్ణ,కాముని రాము, బోగ సత్తయ్య ,ఏల సురేష్, యుగేందర్, పాము నర్సింహురావు, పిట్టల రాములు, చింతకింది అజయ్ భేటీ మధు, బొడ్డు కృష్ణ, కుడికల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వైజరీ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలి






**-ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ...**

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
అడ్వైజరీ బోర్డుల ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మికుల హక్కులను హరించి వేస్తూ రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న హక్కులను కూడా కేంద్ర ప్రభుత్వం లాక్కొని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా వచ్చేటటువంటి ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా సంక్షేమ అడ్వైజరీ బోర్డుల ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం సహజ మరణానికి ప్రమాద బీమా కింద 6,30,000 నుండి 5 లక్షలకు కుదిస్తూ... సహజ మరణానికి ఒక లక్ష 30 వేలు శాశ్వత అంగవైకల్యానికి 5 లక్షలు నుండి నాలుగు లక్షలు ఈ సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పాలని ఆగస్టు 21న ఇన్సూరెన్స్ కంపెనీలను టెండర్లు పిలవడం జరిగింది. సంక్షేమ అడ్వైజరీ బోర్డు అనుమతి తోటే ఇన్సూరెన్స్ కంపెనీలను టెండర్లను పిలుస్తున్నామని ప్రకటించారు. ఐఎఫ్టియు ఆరెల్లి కృష్ణ ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికులకు అన్ని వసతులు హక్కులు అడ్వైజరీ బోర్డు ద్వారా అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కంజర్ల బాపు,నందన బోయిన కుమారస్వామి,కుసుమ, రమేష్,పిట్టల మల్లేశం,బోళ్ల నగేష్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**-పారిశ్రామికవేత్త భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి ఎన్ రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి,/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామపంచాయతీ మాజీ వార్డు మెంబర్ బాసాని శీను తండ్రిగారైన బాసాని నరసింహ మరణించడం జరిగింది. వారి పార్థివ దేహాన్ని సందర్శించి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ధైర్యం చెప్పి 5016/ వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి.ఎన్.రెడ్డి ఈకార్యక్రమంలో కొడుకు బాసాని సత్తయ్య,శ్రీను ఎలిమినేటి పెంటయ్య, యాదగిరి, సంతోష్, బాయికాడ శంకరయ్య, చిలకమర్రి నరసింహచారి,బుర్ర శ్రీశైలం, జీనుకాల ఉద్దేశ్,వెంకటేష్, స్వామి,బొగారం రాందాసు,యాదయ్య, ఎండి పజిల్, శ్యామ్, సంతోష్ కుమార్, అరూరు బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుడు ఆవుల బిక్షపతి, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణ వాసి మాచర్ల రాజుకు డాక్టరేట్




**తరంగాలు/పరకాల:**
హనుమకొండ జిల్లా పరకాల పట్టణానికి చెందిన మాచర్ల రాజు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. మాచర్ల రాజు పరిశోధన "రీ-ఎవాల్యూషన్ ఆఫ్ లైమ్‌స్టోన్ రిసోర్స్ ఇన్ పల్నాడ్ బేసిన్ పార్ట్స్ ఆఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ యూజింగ్ రిమోట్ సెన్సింగ్ & జీఐఎస్" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీలోని జియాలజీ డిపార్ట్మెంట్లో ప్రొఫెసర్ ఎ. నర్సింగ్ రావు (రిటైర్డ్) పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు మాచర్ల రాజుకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందజేశారు. ఈ పరిశోధన భావితరాలకు ఉపయోగపడే సున్నపురాయి ఖనిజ వనరులను అంచనా వేయడం అనే అంశంపై జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, తోటి రిసర్చ్ స్కాలర్లు, స్నేహితులు మరియు సహోద్యోగులు రాజును అభినందించారు. ఈ సందర్భంగా మాచర్ల రాజు పరిశోధన చేయడానికి అవకాశం కల్పించి ప్రోత్సహించి సహాయ సహకారాలు అందించిన సూపర్వైజర్ ప్రొ. ఎ. నర్సింగ్ రావు సార్‌కు, సహకరించిన ప్రొఫెసర్లకు, మిత్రులకు, సైయంట్ యజమాన్యం మరియు సహోద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ప్రస్తుతం రాజు సైయంట్ హైద్రాబాద్ ప్రైవేట్ సంస్థలో సీనియర్ జియాలజిస్ట్‌గా పనిచేస్తున్నారు.

## స్వయంకృషి వృద్ధాశ్రమంలో అన్నదానం

**-బక్కి వేణు-భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె శ్రీవర్షిని పుట్టినరోజు సందర్భంగా యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ..**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా రంగశాయిపేటకు చెందిన బక్కి వేణు-భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె బక్కి శ్రీవర్షిని పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు బక్కి వేణు- భాగ్యలక్ష్మి దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 344వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బక్కి వేణు- భాగ్యలక్ష్మి,బక్కి శ్రీవర్షిని, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్ , సృజన,జ్యోతి,భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్, యాద రవికుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ ,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్ పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయంలో శనివారం తెలంగాణ సాయుధ పోరాట సమరయోధులు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులు కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో, పద్మశాలి సేవా విభాగం అధ్యక్షులు సాయిని యాదగిరి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతగానో పరితపించారని, తన ఇంటినే ఉద్యమశాలగా నడిపించిన మహోన్నతమైన నేత అని కొనియాడారు. కుల మతాలకతీతంగా ఉద్యమకారులను ఏకం చేసి సుదీర్ఘ పోరాటం చేసిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన ఆదర్శప్రాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎక్కలదేవి శ్రీనివాస్, గంజి వెంకటేష్,రచ్చ సంతోష్,నామాల జగన్,పాపని లక్ష్మయ్య,బోడ ఈశ్వర్,బత్తిని రాఘవేందర్,రవి,శాఖ గ్రంథాలయ ఇన్చార్జి పిట్టల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి...

**-ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్**



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :** తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ అన్నారు. శనివారం వరంగల్ నగరంలోని ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రంలో ఉద్యమంలో పాల్గొని గాంధీ అనుచరుగా పేరుంది ఆర్యవైశ్య ముద్దుబిడ్డగా కులమతాలకు అతీతంగా అనేక ఉద్యమాలు చేపట్టిన మహానీయులు తెలుగు భాషా రాష్ట్రాల్ని ఏర్పాటు చేయాలని,ఒకే భాష మాట్లాడేవాళ్లంతా ఒకే రకంగా ఉండాలని, భావనతో 56 రోజుల పాటు ఆమరణ దీక్ష చేపట్టిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభలో పిలుపు లో భాగంగా వరంగల్ జిల్లాలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. సోమవారం వరంగల్లో నిరసన కార్యక్రమం చేపట్టాలని ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందించాలని అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీ లకు వినతి పత్రాలు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ అసెంబ్లీలో కూడా చర్చించి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించే విధంగా తీర్మానం చేయాలని తెలంగాణ ఉద్యమంలో అనేక త్యాగాలు చేసిన సురవరం ప్రతాపరెడ్డి పేరును అనేక సంస్థలకు పెట్టుకునే అవకాశం ఉంది ఏ సంస్థ పెట్టిన అలాంటి త్యాగమూర్తులను మేము మద్దతిస్తామని శ్రీరాముల పేరు మాత్రం తీయకూడదని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగేంద్రబాబు, ఇమ్మడి శ్యాంబాబు అక్కినపల్లి రాజ్ కుమార్,అల్లాడి వీరభద్రయ్య పాల మురళీధర్, పల్లా పరమేశ్వర్ దాచేపల్లి సీతారాం యాద గణేష్, పుల్లూరు రఘుబాబు, అయిత రాజేంద్రప్రసాద్, మీత్తింటి సురేందర్, శ్రీధర్,పబ్బతి సత్యనారాయణ, ఇతరులు పాల్గొన్నారు.

## తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బా సానీ నరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ నాయకులు,వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5,000/ఐదువేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహ రెడ్డి తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు కసర బోయిన లింగయ్య యాదవ్ మండల్ ఓబీసీసెల్ చిలకమర్రి కనకాచారి మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య మాజీ సర్పంచ్ మాజీ స్కూల్ చైర్మన్ ఆవుల అంజయ్య మర్రి నాగరాజు పిట్టల సుధాకర్ వెలిమినేటి సంతోష్ మీసాల మచ్చి కసిర బోయిన నరసింహ సుంకి ఆనంద్ బత్తిని వెంకటేష్ సాయిలు లోతుకుంట రాములు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాసాని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో బాసాని సతయ్య, గ్రామపంచాయతీ మాజీ వార్డు మెంబర్ బాసాని శీను, తండ్రిగారైన బాసాని నరసింహ పరమపదించినారు. వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ధైర్యం చెప్పి 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన డిసిసి,ఉపాధ్యక్షుడు వాకిటి అనంత రెడ్డి, ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,కార్యదర్శి కొడితాల కరుణాకర్, బండారి నర్సింహ రెడ్డి, దామెర అంజయ్య, బుర్ర శ్రీశైలం,మర్రి ముత్యాలు,సుంకిశాల పరమేశ్,వేముల ఎట్టయ్య,జక్కిడి సాయి రెడ్డి,నర్సిరెడ్డి, రెబ్బసు నరేశ్ చిలకమర్రి శ్రీను, ఉపేందర్,రేఖ మత్స్యగిరి,వేముల నర్సింహ, కసిరబోయిన మహేష్, ఎలిమినేటి పెంటయ్య యాదగిరి శంకరయ్య క్యాథరి బిక్షం,పందిరి సంపత్,బోగరం ఎల్లయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆలేరు నియోజకవర్గ కేంద్రం వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు(ఎం) మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు,ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, ఎలగందుల శ్రీను, గట్టు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి కి గాయాలు...

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



గురువారం ఉదయం 8 గంటల సమయంలో, గూడూర్ గ్రామ శివారులో రైస్ మిల్లుల దగ్గర, అద్దంకి-నార్కెట్ పల్లి రోడ్డుపై జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియని సుమారు 50-55 ఏళ్ల మధ్య వయస్సున్న మగ వ్యక్తి గాయపడ్డాడు. ఈ వ్యక్తి గూడూర్ వైపు నుంచి మిర్యాలగూడ వైపు నడుచుకుంటూ వెళుతుండగా, దామరచర్ల వైపు నుంచి మిర్యాలగూడ వైపు టీఎస్ 05 ఎఫ్ ఎఫ్ 7965 నంబర్ కలిగిన మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న పరంగి మధు బాబు, కొండ్రపోల్ గ్రామానికి చెందిన వ్యక్తి, అతనిని తప్పుతొడగడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు కావడంతో, వెంటనే అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రి, మిర్యాలగూడకు తరలించారు. అతని మానసిక స్థితి సరిగా లేనట్లుగా అనుమానిస్తున్నారు. గూడూర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ పాక రాజశేఖర్ ఫిర్యాదు ఆధారంగా, మధు బాబు మీద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వ్యక్తి వివరాలు ఇంకా తెలియకపోవడంతో, అతని ఫోటోతో పాటు గుర్తింపు కోసం ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.
-ఏ ఎస్ ఐ రాములు నాయక్

## కొండా లక్ష్మణ్ బాపూజీ12వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి ఘన నివాళులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శనివారం రోజు కొండాలక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ కమిటీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్ బేతి రాములు, జిల్లా గ్రంధాలయ మాజీ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశ కంటి శ్రీనివాస్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ జల్లి నరసింహులు, పట్టణ రైతు అధ్యక్షులు జూకంటి చిన్న ఉప్పలయ్య, పట్టణ కార్యదర్శి దయ్యాల సంపత్, వార్డు అధ్యక్షులు నారాయణ సిద్ధులు, ఎండి ఫయాజ్, చింత కింది సిద్ధులు, నర్సింగరావు ,గట్టు శ్రీను, టింకు, ఎలగందుల రామ ఋషి మరియు బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో బాపూజీది కీలక పాత్ర

**-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**



తెలంగాణ ఉద్యమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీది కీలక పాత్ర అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమకారులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వర్ధంతి సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ మలదశ ఉద్యమ నాయకులు సామాజిక ప్రజా సేవకులు మన బాపూజీ యాది లో వారు తెలంగాణ కోసం ఎప్పుడు కలకనీవాడని ఆకల నెరవేర్చిన ముందే ఈ లోకాన్ని విడిచిపెట్టి పోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన బాబుద్యానికి లోనయ్యారు వందేమాతరం కిట్ ఇండియా ఉద్యమాలు బాపూజీ భాగ్యసమయ్యారని ఆయన తెలిపారు. తొలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమానికి వారి జలదృశ్యం నివాసం ఉద్యమానికి వేదికాని వారన్నారు వారి పోరాట స్ఫూర్తి మార్గదర్శకమని ఆయన తెలిపారు. తెలంగాణ రావడానికి బాపూజీ ఆధ్యులు అని,బాపూజీ త్యాగానికి తెలంగాణ సమాజం ఎప్పటికీ మరవదని ఆయన పేర్కొన్నారు. నేటి యువత బాపూజీని ఆదర్శం తీసుకోవాలని ఆయన ఉద్యమ స్ఫూర్తిని పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న గౌడ్,బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు వెంకన్న, శ్రీనివాస్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

**-సైకాలజిస్ట్ సత్య హ్యూమన్ రైట్స్**





**తరంగాలు/పర్వతగిరి:** విద్యార్థులు ఒత్తిడిని జయించాలని సైకాలజిస్ట్ మరియు మోటివేషనల్ స్పీకర్ సత్య హ్యూమన్ రైట్స్ అన్నారు. పర్వతగిరి మోడల్ స్కూల్లో విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్ తరగతులకు హాజరై ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఒత్తిడిని జయిస్తూ క్రమశిక్షణతో చదువుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. లక్ష్యం లేని విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోలేడని గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించేందుకు నిరంతరం ఏకాగ్రతతో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీశైలం,హ్యూమన్ రైట్స్ జయరాజ్,బుగ్గ కల్పన మానవ హక్కుల న్యాయ సలహాదారు(ఎల్ ఎల్ బి), కరీం ప్రచార అధికారి, మధు ఆర్గనైజర్ ఎద్దు రాహుల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ కి నివాళులర్పించిన

**-ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



మిర్యాలగూడ చేనేత పితామహులు స్వాతంత్ర సమర యోధులు, తెలంగాణ తొలి మలి ఉద్యమకారులు మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ, వర్ధంతి సందర్భంగా,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ మరియు డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ కోసం లక్ష్మణ్ బాపూజీ తన జీవితం అంకితం చేశారని, పోరాటంలో ఉన్నా, చట్టసభల్లో ఉన్నా అనుక్షణం ప్రజా సంక్షేమం కోసం పరితపించిన మహానేత అన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తెలంగాణ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. పేద ప్రజలకు అనేక సేవలందించి, బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ జీవితాశయాన్ని ప్రతిఒక్కరం ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రముఖులు, బిసి నాయకులు మరియు బ్రదర్స్ పాల్గొన్నారు..

## మోత్కూర్ పట్టణంలో బిజెపి సభ్యత్వాల నమోదు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పట్టణంలో ఐదో వార్డులో సభ్యత్వాలు నమోదు చేస్తున్న పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు మాదు సోమేశ్వరి ఉన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్వర్యంలో, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ, వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించబడ్డాయి. బాపూజీ, తన జీవితమంతా తెలంగాణ పక్షంగా నిలబడ్డ మహానేత, మూడుతరాల ప్రజలకు ఉద్యమ వారధిగా నిలిచారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి గా తన పాత్రను ప్రదర్శించి, పద్మశాలి ముద్దుబిడ్డ గా ప్రజలకు సేవ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా రాపోలు వెంకటేశ్వర్లు, కన్వీనర్‌గా కొంగరి నారాయణ పాల్గొన్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులుగా జిల్లా లక్ష్మీనారాయణ, వాలుగొండ బ్రహ్మంగారు, పున్న వెంకటేశ్వర్లు గురుస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిని ప్రసాద్, మీడియా & ప్రచార కార్యదర్శి రావిరాల శ్రీనివాస్, గుంటి బ్రహ్మయ్య, బొల్లా రామ నర్సయ్య, చిలుకూరి శ్రీనివాస్ తదితరులు సక్షమంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి కుల బాంధవులందరూ తమ సమర్పణతో ఈ ఘన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కళ్యాణ లక్ష్మి చేయూత పథకం చెక్కులను గ్యాస్ సబ్సీడీ పత్రాలను పంపిణీ

**-లబ్ధిదారులకు అందచేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వైఎస్ఎన్ గార్డెన్స్ లో కళ్యాణ లక్ష్మీ షాధిముబారక్, చేనేత మరియు జౌలీ శాఖ నేతన్నలకు చేయూత త్రిఫ్ట్ ఫండ్ పథకం ద్వారా లబ్ధిదారులకు చెక్కులను,గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**-అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ కూసుమంచి ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. ప్రజారోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ విధులు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్,విధులకు వైద్యులు,సిబ్బంది సకాలంలో హాజరు కావాలని,ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు.మండలంలో గర్భిణీ స్త్రీల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, ఎన్.సి.డి సర్వే నిర్వహణ,ఫీవర్ సర్వే నిర్వహణ,వైరల్ జ్వరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు,ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, తదితర అంశాలను ఆరా తీసిన అదనపు కలెక్టర్ వైద్యాధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ తనిఖీ సందర్భంగా వైద్య అధికారులు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సమన్వయంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పేరెంట్ టీచర్స్ సమావేశం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలలోని ఉపాధ్యాయులు సమన్వయంతో కలసికట్టుగా పనిచేస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడం కోసం ఉపాధ్యాయులు నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, పాఠశాలలో జరుగుతున్న అంశాలను ఉపాధ్యాయులు రెగ్యులర్ గా, వాట్సాప్ లేదా డైరీ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందిస్తారని, పాఠశాలలో ఏం నేర్చుకుంటున్నారో ప్రతి రోజు ఇంటి వద్ద తల్లిదండ్రులు పరిశీలించాలని, ప్రతిరోజు కొంత సమయం ఇంటి వద్ద పిల్లలు చదివే విధంగా చూడాలని కోరారు. ప్రతి రోజు పాఠశాలలో ఇంగ్లీషు, స్పోర్ట్స్ ప్రత్యేక పిరియడ్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలలో నిర్వహించే పేరెంట్, టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు రెగ్యులర్ గా హాజరుకావాలని, ప్రతి సబ్జెక్టులో తమ పిల్లల పురోగతి వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు ఏ సబ్జెక్ట్ లో వెనకబడి ఉన్నారు, అందులో పురోగతి సాధించేందుకు తీసుకుంటున్న చర్యలు గురించి సంబంధిత ఉపాధ్యాయులతో చర్చించాలని కలెక్టర్ అన్నారు. పాఠశాలల్లో ఉన్న వసతులను కూడా పేరెంట్,టీచర్స్ మీటింగ్ సందర్భంగా తల్లిదండ్రులు పరిశీలించాలని,పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యత,పాఠశాలల్లో ఉన్న టాయిలెట్స్,తరగతి గదులు మొదలగు వసతులను పరిశీలించాలని,ఏవైనా సూచనలు ఉంటే తెలియజేస్తే వచ్చే పేరెంట్ టీచర్స్ మీటింగ్ నాటికి సవరించే ప్రయత్నం చేస్తామని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు ముందస్తుగా తప్పనిసరిగా విద్యార్థులను రెగ్యులర్ గా పాఠశాలలకు పంపాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో టిఎల్ఎం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన చేస్తున్నామని,ప్రతి విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా శ్రద్ధ చూపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పేరెంట్ టీచర్స్ సమావేశం సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలు,ఇతర అంశాలను తల్లిదండ్రుల నుంచి తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో అదనపు టాయిలెట్ల నిర్మాణానికి,ఉన్న టాయిలెట్ లు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్,పాఠశాలలోని టాయిలెట్స్, వంట గది,ఆర్.ఓ.ప్లాంట్ గది, కిచెన్ గార్డెన్ లను పరిశీలించారు. ఆర్.ఓ.ప్లాంట్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి వెంటనే అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఎంపి రవిచంద్ర నివాళి..



**తరంగాలు/ హైదరాబాద్:** బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా శనివారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ముందుగా బాపూజీ చిత్రపటానికి పూలదండలు వేసి, పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ న్యాయవాదిగా, మంత్రిగా,పోరాటయోధుడిగా తెలంగాణ సమాజానికి,బడుగు బలహీన వర్గాలకు బాపూజీ చేసిన సేవల్ని ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్,రావుల చంద్రశేఖరరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్,బాల్క సుమన్, బొల్లం మల్లయ్య యాదవ్,నోముల భగత్,బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్,జూలూరు గౌరీశంకర్,చిరుమళ్ల రాకేష్, గజ్జెల నగేష్,గెల్లు శ్రీనివాస్ యాదవ్,వాసుదేవ రెడ్డి,ఉపేంద్రాచారి, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, గోసుల శ్రీనివాస్ యాదవ్ తదితర ప్రముఖులు బాపూజీ చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించారు.

## దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** తిరుమల తిరుపతి దేవస్థానం, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైయున్న ఈ పవిత్ర ప్రదేశంలో శ్రీవారికి ప్రీతిపాత్రమైన లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు మరియు కల్తీ నెయ్యి వినియోగం జరుగుతోందని వస్తున్న వార్తలు, భక్తకోటి హిందువుల మనసులో తీవ్ర అవస్థలను కలిగిస్తున్నాయి. ఈ కల్తీ విషయం నిజమైతే, అది హిందూ ధర్మంపై భారీగా కుట్ర జరుగుతోందన్న అనుమానం వ్యక్తమవుతోంది. లడ్డు ప్రాముఖ్యతను తగ్గించడం, టీటీడీపై కోట్లాది భక్తుల విశ్వాసాన్ని కూల్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి దుష్టమైన పనిని కొనసాగించడానికి ఉన్నత స్థాయి వ్యక్తుల పాత్ర తప్పనిసరిగా ఉండాలని, అందువల్ల ఇతర రాష్ట్రాల్లో విచారణ జరగాల్సి ఉందని భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ పట్టణ శాఖ అభిప్రాయపడింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, జిల్లా నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి, మదన్ మోహన్, రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, కొండేటి శేఖర్, అజయ్, యువ మోర్చా రాష్ట్ర స్పోర్ట్స్ పర్సన్ చిల్లంచర్ల అభి, మేడి నవీన్, అశోక్, మనిలాల్, బొట్టు సోములు, రాజి రెడ్డి, లక్ష్మారెడ్డి, కంచుకొమ్ముల వేణు, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరాజు శివ, పెద్ద బోయిన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సిబిఐతో సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉన్నట్లు మిమ్మల్ని కోరుతున్నారు.

## శేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి...**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన కొమ్మారెడ్డి శేఖర్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. శనివారం శేఖర్ రెడ్డి దశ దిన కర్మ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి హాజరై చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చేన్నకేశవులు, చల్లా పాపిరెడ్డి,మూసిన శ్రీనివాస్,ఈదునూరి సాయికృష్ణ,ఈదునూరి ప్రభాకర్,గంధం రాజు, తాళ్లపెల్లి చెన్నకేశవులు,కొల్లి కృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ప్రముఖులతో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర భేటీ





**తరంగాలు /హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శనివారం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్, నోముల భగత్,బొల్లం మల్లయ్య యాదవ్,బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్,జూలూరు గౌరీశంకర్, డాక్టర్ చిరుమళ్ల రాకేష్,ఆంజనేయులు గౌడ్,గెల్లు శ్రీనివాస్ యాదవ్,ఉపేంద్రాచారి,దూదిమెట్ల బాలరాజ్ యాదవ్,ఆలకుంట హరి,గోసుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. అంతకు ముందు ఎంపీ వద్దిరాజు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో కలిసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో సమావేశమై సమకాలీన రాజకీయాలపై చర్చించారు.

# ఈనెల 23న బ్లాక్ డే ను జయప్రదం చేయండి

**-అఖిలపక్ష కార్మిక రైతు సంఘాల నాయకుల పిలుపు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కిసాన్ సంయుక్త మోర్చా ఎస్కేయం ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 23న దేశవ్యాప్త బ్లాక్ డే ను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక,రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. ఖమ్మం మంచికంటి భవన్ లో అఖిల పక్ష కార్మిక,రైతు సంఘాల సంయుక్త సమావేశం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎండి వై పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అఖిలపక్ష కార్మిక సంఘాల రైతు సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గళం ఇప్పాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలతో పాటు కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగబోదని వారు స్పష్టం చేశారు. రైతు సంఘాలతో జరిగిన చర్చలలో కనీస ధరను ప్రకటిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఎందుకు ప్రకటించలేదు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రధానిపై ఉందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా దేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నల్ల జండాలతో నిరసన తెలియజేస్తూ బ్లాక్ డేను నిర్వహిస్తున్నారని ఖమ్మంలో కూడా ఈనెల 23వ తేదీన బ్లాక్ డే నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి రామయ్య ,వెంకటరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు మక్కా శేఖర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ ఉపాధ్యక్షులు పేరబోయిన మోహన్ రావు,ఐఎన్టీయూసీ నాయకులు పాల్వంచ కృష్ణ, షేక్ అపజల్ సీఐటీయూ జిల్లా నాయకులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోర్డు డైరెక్టర్ల సమావేశంలో పాల్గొన్న

**-టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



**తరంగాలు/ హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ 78 వ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలపై,టర్నోవర్స్,బ్యాంక్ పురోగతి పై, ఐటి రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ,నాబార్డ్ సర్కులర్ల అమలుపై,రైతు రుణ మాఫీపై వారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య,డైరక్టర్లు, రవీందర్ రావు,చిట్టి దేవేందర్ రెడ్డి,కంభం శ్రీనివాస్ రెడ్డి,అడ్డీ బోజా రెడ్డీ,విష్ణు వర్ధన్ రెడ్డి, వేంకటేశ్వర రావు,రమేష్ రెడ్డి,ప్రొఫెషనల్ డైరక్టర్లు మోహనయ్య,శ్రీనివాసులు రెడ్డి, టేస్కాబ్ ఎండీ గోపి ఐఎఎస్, అడిషనల్ రిజిస్ట్రార్ శ్రీనివాస్,నాబార్డ్ సీజిఎం సుశీల చింతల,టేస్కాబ్ సీజిఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ముత్తం పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే రేగా నివాళి



**పినపాక/తరంగాలు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం,కరకగూడెం గ్రామానికి చెందిన బైరిశెట్టి సత్యనారాయణ(ముత్తం శెట్టి)అనారోగ్యంతో మృతిచెందగా సమాచారం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముత్తం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి-సహాయ కార్యదర్శులుగాబుగ్గ చంద్రమౌళి,వేముల నాగరాజుల ఎన్నిక





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామశాఖ11 వ మహాసభలో నూతన కార్యదర్శిగా బుగ్గ చంద్రమౌళి,సహాయ కార్యదర్శి గా వేముల నాగరాజులు ఎన్నికయ్యారని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో పల్లె దవాఖానకు నూతన భవనాన్ని నిర్మించాలని,పులిగిల్ల నుండి కెర్చిపల్లి వరకు అద్వాన్నంగా మరీనా బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రహరీ గోడను పూర్తిగా నిర్మించాలని పులిగిల్ల నుండి కదిరేణిగూడెం వరకు బీటీ రోడ్డును నిర్మించాలని గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని అర్హత కలిగి పెన్షన్లు రాని వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని తీర్మానాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ గెజిటెడ్ హెడ్మాస్టర్ నర్సింహారావు,స్కూల్ హెడ్మాస్టర్ శంకర్ గౌడ్,చైర్మన్ జయమ్మ, రైతు సంఘం నాయకుడు స్వరాజ్యం బాబు రెడ్డి, ఉపాధ్యాయులు, ఈశ్వర్రెడ్డి, మైనోద్దిన్, వెంకటేశ్వర్లు,బాలమ్మ, శివాని,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం



**మోత్కూరు తరంగాలు**
మోత్కూరు మండలంలోని పొడిచేడు గ్రామంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వినాయక నిమజ్జనం శనివారం ఘనంగా నిర్వహించారు. లడ్డూ వేలం పాటలో భాగంగా గ్రామానికి చెందిన నర్రె నరసింహ 31500 రూపాయలకి లడ్డు ను దక్కించుకున్నారు. అనంతరం గ్రామంలో వినాయక శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు,మహిళలు,చిన్నలు,పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి

**-బీసీ జేఏసీ నివాళులు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ చేనేత పితామహులు, స్వాతంత్ర సమర యోధులు మరియు తెలంగాణ తొలి మలి ఉద్యమకారులు స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ, వర్ధంతి సందర్భం గా బీసీజెఏసి ఆధ్వర్యంలో, మారం శ్రీనివాస్ అధ్యక్షతన వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మారం శ్రీనివాస్ మాట్లాడుతూ, "కొండ లక్ష్మణ్ బాపూజీ తమ జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని, పోరాటంలో ఉన్నా, చట్టసభల్లో ఉన్నా, ప్రజా సంక్షేమం కోసం ఆయన అనుక్షణం పరితపించారని" తెలిపారు. ఆయన సాహసాన్ని, సేవా పణి ని కొనియాడుతూ, "తెలంగాణ ఉద్యమంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించి, తెలంగాణ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నార" అన్నారు. తన జీవితంలో పేద ప్రజలకు అనేక సేవలందించిన కొండ లక్ష్మణ్ బాపూజీ, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన మహానేతగా గుర్తించారని ఆయన అన్నారు. "వారి జీవితాశయాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి" అని స్ఫూర్తిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయ్ సింహారెడ్డి, బీసీ సంఘం నాయకులు చిరుమర్తి కృష్ణయ్య, చిలుకూరి బాలు, స్కైలాబ్ నాయక్, పసుపులేటి శ్రీనివాస్, తమ్ముడు బోయిన అర్జున్, చంద్రమౌళి, డాక్టర్ రాజు, మాలమహానాడు రవి, జయరాజ్, క్యామ వెంకటేశ్వర్లు, నాగభూషణం, రాపోలు వెంకటేశ్వర్లు, శ్రీరాములు గౌడ్, పున్న రాములు, ఈశ్వర చారి, పాండు, బ్రహ్మచారి, రాంప్రసాద్, మహేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకన్న గౌడ్, కుమ్మరి వెంకన్న, చిలుకూరు శ్యామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం, కొండ లక్ష్మణ్ బాపూజీ యొక్క గొప్పతనం, సమాజానికి చేసిన సేవలను ప్రస్తావిస్తూ, ఆయన ఆదర్శాలను ప్రేరణగా తీసుకునేలా ప్రోత్సహించింది.

# విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి..

**-ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య**
**-కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు పి రమణ రావు**



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:**
ప్రభుత్వ పాఠశాలలోనే అర్హులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను బోధించడం జరుగుతుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పి రమణ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాధు రమేష్ లు అన్నారు. శనివారం పాఠశాల ఆవరణంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాల మాయలో పడి లక్షల రూపాయలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను బోధిస్తున్నందున విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించడంతోపాటుగా వృత్తి విద్య నైపుణ్యాలను సైతం నేర్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి శిక్షణ తో పాటు కళాకృత నైపుణ్యాలు, విద్యార్థుల యొక్క మానసిక ఉల్లాసానికి ఫిజికల్ డైరెక్టర్ చేత స్పోర్ట్స్ నైపుణ్యాలు, విద్యార్థుల యొక్క మానసిక శారీరక దృఢత్వం కోసం ప్రత్యేక కరాటే ఉపాధ్యాయుని చేత శిక్షణ, విద్యార్థినిల కోసం ప్రత్యేక నైపుణ్య శిక్షణలు నేర్పించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు రమణారావు తెలిపారు. కావున ప్రతి తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు అనిల్, ఉపాధ్యాయులు దేవయ్య, మదన్మోహన్, కుమారస్వామి, రాజేశ్వరరావు, లలిత్ కుమార్, కళ్యాణి, ధనలక్ష్మి, నర్సింగరావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బ్యుల బెట్రీస్, రాజకుమారి, అనిత, రహీం, శ్రీనివాస్, సురేష్, సి ఆర్ పి , విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాండవుల సాయిలు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లె గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు పాండవుల వెంకటేశ్వర్లు తండ్రి పాండవుల సాయిలు చనిపోవడంతో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ సాయిలు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గోనెల నరహరి, జిల్లా కార్యదర్శి నీల సుధాకర్, పాండవుల రాంబాబు, డ్యాగల శ్యామ్ ప్రసాద్, ఈర్ల రాజు, పిట్టల రామస్వామి, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్, ఈర్ల నరేష్, పాండవుల రాజేశ్వర్, లక్క మధునయ్య తదితరులు పాల్గొన్నారు.



# నూతన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

-కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుంది
-మహిళలను గృహ జ్యోతి గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
-ప్రతి నియోజకవర్గానికి 3500 వందల ఇందిరమ్మ ఇల్లులు





**పినపాక/తరంగాలు**
పినపాక మండల కేంద్రంలో భూపాలపట్నం గ్రామపంచాయతీలో నూతన పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. ముందుగా ఆయన గ్రామంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ కంటిపూడి వెంకటేశ్వరరావు తో కలిసి గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఉత్తమ గ్రామపంచాయతీగా భూపాలపట్నం ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావును, సర్పంచ్ కృష్ణంరాజు, ఉప సర్పంచ్ నిట్ట వెంకటేశ్వర్లు ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన విధంగా ప్రతి హామీని అమలు పరచామని తెలియజేశారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతోపాటు, గ్యాస్ సైతం మాట ఇచ్చిన విధంగా 500 కే అందిస్తున్నట్లుగా తెలిపారు. అక్టోబర్ 2 నుండి నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలను త్వరలోనే ప్రారంభిస్తామని, నియోజకవర్గానికి 3500 సిద్ధంగా ఉన్నాయని, ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇల్లులు ప్రభుత్వం మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. మహిళలను గృహ జ్యోతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఎవరికైనా ఎటువంటి ఆపద వస్తే తనను సంప్రదించాలని, వారికి హైదరాబాదులో ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేపిస్తామని తెలిపారు. మహిళలు అధైర్యపరవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూపాలపట్నం గ్రామపంచాయతీలో ప్రతి ఒక్కరిని ఆనందంగా పలకరిస్తూ, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, భూపాలపట్నం మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, బండారు సాంబయ్య, నవాతి శీను, శ్రీనివాస్ రెడ్డి, సీతయ్య, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నూర్ లో ఘనంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలు





**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
చెన్నూర్ మండలం పలు గ్రామాల స్కూల్స్ లలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పిల్లలకు నోట్ బుక్స్, మరియు పెన్నులు, మిఠాయిలను పంచిపెట్టిన చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాడి రాజేందర్ మరియు సోదరి రాజబాపు, దుర్గం రాజబాపు, సాయి, జనగామ శ్రీను, శ్రావణ్, ప్రేమ్ చంద్, పోచం, కొఠారి తిరుపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు

-శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ మాజీ కార్యదర్శి మహమ్మద్ ఆయూబ్..



**వరంగల్ టౌన్ తరంగాలు**
శనివారం గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ నూతన రాధాసారధి మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్సి నేత్రత్వంలో వరంగల్ ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి వెళ్లిన నాయకులు కార్యకర్తలు రాష్ట్ర మంత్రి. తూర్పు శాశన సభ్యులు కొండా సురేఖ ఆధ్వర్యంలో పి. సి. సి మహేష్ కుమార్. దీపాదాస్ మున్సీ ను కలవడం జరిగింది. మహేష్ కుమార్ గౌడ్ కీ వరంగల్ తూర్పు నియోజకవర్గం తరుపున శాలువా కప్పి బొకే తో శుభాకాంక్షలు తెలిపిన నవీన్ రాజు మహమ్మద్ అయూబ్ మీసాల ప్రకాష్ కొత్తపల్లి శ్రీను మడిపల్లి కృష్ణ కార్పొరేటర్లు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గణపతి శోభాయాత్ర



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన స్పందన,రక్షణ యూత్ యువకులు ఏర్పాటుచేసిన గణనాధుని ఉత్సవాలు 13రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు అందుకున్న గణపయ్య ఇక వీడ్కోలంటూ గంగమ్మ ఒడికి చేరాడు. చివరి రోజు గురువారం గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శోభాయాత్ర కనులపండుగగా సాగింది. చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామంలో మహిళలు యువత డప్పు చప్పుళ్ళు, డీజే పాటలు, మహిళా కోలాటాలు, యువత జై బోలో గణేష్ మహారాజ్ కి అంటూ గ్రామంలో నృత్యాలతో నిమజ్జన వేడుకలు అంబరాన్ని అంటాయి. గ్రామంలోని నల్లచెరువు గంగమ్మ ఒడికి చేరి భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు తక్కెళ్ళపల్లి అంబేద్కర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గణేష్ విగ్రహం దాత వల్లంపట్ల పోషయ్య ఆధ్వర్యంలో,నవరాత్రి ఉత్సవాలు గణనాధుని మండపం వద్ద కల్చరల్ ప్రోగ్రామ్స్,300 మందికి అన్నదాన కార్యక్రమం,మరియు మహిళా కోలాటాలు నిర్వహించి 60 మంది మహిళలకు చీరలు అందించి గణనాధుని శోభాయాత్రలో సహాయ సహకారాలు అందించిన వల్లంపట్ల పోశయ్య సతీమణి లక్ష్మమ్మ కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో గణనాధుడు దీవించి ఇలాంటివి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి యువతను ప్రోత్సహించాలని గణనాథుడి ఆశీస్సులు వారి కుటుంబం పై ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లంపట్ల చిన్న లింగయ్య (పెద్ద మేతరి),మిర్యాల బిక్షం, కర్పూరం లక్ష్మీనరసయ్య, వల్లంపట్ల భరత్,మెరుగు సురేష్,వలంపట్ల కిట్టుబాబు,ఎర్ర వెంకన్న, మెరుగు అబ్రహం,మెరుగు అశోక్, ఏడుకొండలు,వలంపట్ల రేవంత్ ఎరకచర్ల. సైదులు, మాతంగి సుధాకర్, వల్లంపట్ల ఈదయ్య, వల్లంపట్ల సతీష్ (వెంకన్న), మెరుగు వెంకటయ్య (ఏసు), ముషంపేల్లి లింగయ్య, కొత్తపెల్లి.వెంకన్న కొండేటి చిరంజీవి,టైగర్ అశోక్,గంట దుర్గయ్య, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మహేష్



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ముందు ఎన్టీఆర్ నగర్ రహదారిలో శుక్రవారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో బాణాల పరమేశ్వర్ 55 సంవత్సరాలు కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ప్రెసిడెంట్ అడుప మహేష్ కు సమాచారం ఇవ్వగా అక్కడ ఉండి అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏనుమాముల ఎస్ఐ పోగుల శ్రీకాంత్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి అతన్ని అంబులెన్స్ లో తరలించడం జరిగింది.

## టీ. పి.టీ. ఎఫ్ మండల కమిటీ ఎన్నిక





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ కేసముద్రం మండల సర్వ సభ్య సమావేశాన్ని స్థానిక జెడ్ పి.పి.ఎస్.కేసముద్రం స్టేషన్ హై స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం,జిల్లా ఉపాధ్యక్షులు బాలాస్టి రమేష్ హాజరై నూతన మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల శాఖ అధ్యక్షులు గా కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గుండు. సురేందర్,ప్రధాన కార్యదర్శి గా అర్పణపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఎన్.నర్సింహ రాజు ను ఉపాధ్యక్షులుగా ఎస్.రాధిక,కొమ్ము రాజేందర్,జిల్లా కౌన్సిలర్లు గా చీకటి వెంకట్రామనర్సయ్య,బి.అంజయ్య ,ఎమ్. సదయ్య లు కార్యదర్శులుగా జి.మోహన కృష్ణ,బి.చందర్, వి.నర్సయ్య యూ.ప్రణయ్ కుమార్ వివిధ కమిటీ ల కన్వీనర్లు గా జి.శ్రీనివాస్,ఏ. ప్రణీత,కోడెం శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు గా ఏ.సురేష్ ,ఎస్.రఘుప్రసాద్,ఎమ్.శ్రీనివాస్,ఏ.అరుణ్ కుమార్,జి.చిన్నమ్మ వి.శ్యామలత ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.జి.ఏచ్ .ఎమ్ బి.రాజు సర్,కార్యకర్తలు జి.యాదగిరి,మునీర్ అహ్మద్,ఎస్.సత్యం,ఎన్. శైలజ లు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలు



**తరంగాలు/సంగెం**
స్వతంత్ర సమరయోధుడు ప్రత్యేక తెలంగాణ తొలి, మలిదశ పోరాట వీరులు బడుగు బలహీనవర్గాల ముద్దుబిడ్డ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలను సంగెం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో ఘనంగా నిర్వహించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పద్మశాలి సంఘం అధ్వర్యంలోపూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన పద్మశాలి కుల బంధవులు. ఈ సందర్భంగా సంగెం మండలం పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల నరహరి. సంగెం గ్రామ పద్మశాలి అధ్యక్షులుబిట్ల సత్యానారాయణ తో కలిసి మాట్లాడుతూప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తోలితరం ఉద్యమకారులు, మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో రాజీపడకుండా ,, హైదరాబాదు నడి ఒడ్డున జలదృశ్యంలోని తన సొంత భూమిని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనె ఆశయంగా పోరాటంలో ప్రజలందరి నిలువ నీడ కోసం తృణప్రాయంగా ఇచ్చిన తెలంగాణ పోరాట యోధుడు,మూడు తరాల ఉద్యమ నాయకుడు, తెలంగాణ శ్వసగా తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ కోసం మంత్రి పదవిని 1969 లో త్యాగం చేసి 90 ఏళ్ళ వయసులో జంతర్ మాతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది అని అన్నారు .మరియు అలాంటి ఎందరో త్యాగాలు తుదకు మనందరం పోరాడితేనే ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ గాంధీ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బలహీన వర్గాల ఆశాజ్యోతి,స్వర్గీయ ఆచార్య కొండ బాపూజీ లక్ష్మణ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు ఇప్పకాయల రమేష్ బాబు విజయ ప్రకాష్ మనోహర్ పేరాల లక్ష్మీ నరసయ్య అందే కృష్ణమూర్తి కందగట్ల సంపత్ బిట్ల శ్రీనివాస్ రామకృష్ణ లక్ష్మణ్ తిరుపతి వేణు ప్రసాద్ కటకం బిక్షపతి కోదాటి సత్యం నల్ల రాజు శివశంకర్ పులిపాటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజలకి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు..

-మండి బజార్లో అత్యంత వైభవంగా మున్నాభాయ్ ఆధ్వర్యంలో ఈద్ మీలాదున్నబీ వేడుకలు..





**వరంగల్ టౌన్ తరంగాలు**
మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు మండి బజారులో మున్నాభాయ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి కరిమబాద్ దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా హాజరయ్యారు. మమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా కద్దుకి ఖీర్ , డబుల్ క మిట,స్వీట్లు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఉబెద్ బాబా చేతుల మీదుగా పేద ప్రజలకు పంపిణీ చేశారు. తదనంతరం మున్నాభాయ్ మాట్లాడుతూ మమ్మద్ ప్రవక్త యొక్క ఆశీస్సులు అందరికి ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా అల్లా యొక్క ఆశీస్సులు, ర్యాలీలో పాల్గొన్నటువంటి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మండి బజారు మర్చంట్ అసోసియేషన్ సభ్యులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దాతృత్వం చాటిన చిలువేరు సమ్మి గౌడ్

**-దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేత**

**-సగురం లక్ష్మి పార్థివదేహానికి నివాళు లర్పించిన సమ్మయ్య గౌడ్**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం స్టేషన్ కిష్టాపురం కి చెందిన సగురం భాస్కర్,సగురం యాకయ్య ల తల్లి సగురం లక్ష్మి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని లక్ష్మి పార్దివ దేహానికి సందర్శించి నివాళులర్పించారు. బాధితురాలి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతురాలి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని దహన సంస్కారాలకు మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి కిష్టాపురం వాసులు, యువత సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ పరామర్శలో వారి వెంట జల్లంపల్లి శ్రీను, లింగాడపు యాకన్న, కొంగరి శ్రీను,జల్లంపల్లి శ్రీను,కొంగరి రమేష్, బిర్రు యుగేందర్, తాళ్లూరి కుటుంబ,తేళ్ళ ఆనంద్,కొంగరి అనిల్, జల్లంపల్లి బిక్షపతి, జల్లంపల్లి సాయిబాబా, కొంగరి అర్జున్, జల్లంపల్లి శ్రీకాంత్, సుధాకర్,మనోజ్, మైదం బిక్షపతి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ పండుగ కోసం కుంటను పరిశీలించిన పల్లకొండ హరి



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ గ్రేటర్ కాశిబుగ్గ 19వ డివిజన్ కోటిలింగాల గుడి రోడ్ లోని కుంటను స్థానిక మహిళలు బతుకమ్మ ఆడుకొనుటకు ఉపయోగించుకోవడం జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరము కూడా బతుకమ్మ ఆడుకొని నిమజ్జనం చేయుటకు నిరుపయోగంగా వ్యర్థా లతో కాలువల నుంచి వచ్చే మురుగు నీరు అంతా చేరి విష పూరితంగా మారిన కుంటను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఈనెల 5వ తారీఖున సందర్శించి 3 లక్షల 20 వేల నిధులు కేటాయించి చెత్తను పూర్తిగా తొలగించాలని ఆదేశించడం జరిగింది. కొండా దంపతుల ఆదేనుశారంగా పనులను ప్రారంభించడం జరిగింది. ఇట్టి పని ఇరిగేషన్ కోఆర్డినేటర్ తాటికాయల భాస్కర్ స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత. భాస్కర్, బతుకమ్మ కమిటీ అధ్యక్షులు పల్లకొండ హరి కుమార్, కార్యదర్శి కంది కొండ కిరణ్ కుమార్, ఠాకూర్ రాకేష్,ఎండి రఫీ పాల్గొన్నారు. హరి కుమార్ మాట్లాడుతూ కొండ దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ కుంటలో కలుస్తున్నటువంటి మురుగునీటి కాలువను మళ్ళించే విధంగా చర్యలు తీసుకోగలరని కోరడం జరిగింది.

## మందమర్రిలో ఘనంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు జన్మదిన వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్** మందమరి పట్టణంలో చెన్నూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంచిర్యాల శాసనసభ్యులు ఉమ్మడి జిల్లా ప్రజా నాయకుడు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి జన్మదిన సందర్భంగా మనోవికాస్ పాఠశాలలో కేక్ కట్ చేసి జన్మదిన కార్యక్రమం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనోవికాస్ పాఠశాల విద్యార్థులకు స్వీట్స్ పండ్లు పంచడం జరిగింది. మందమర్రి యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి నయీమ్ మాట్లాడుతూ. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన మహా నేత అని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు కీలక పాత్ర శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అని కొనియాడారు. వారి సేవలు రాష్ట్ర మొత్తం విస్తరించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రేవెల్లి శ్రీకాంత్, చెన్నూర్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ వడ్లురి సునీల్, నాయకులు, అనిరుద్, కమలాకర్, అవునురి నాగరాజ్, సుధాకర్, రాకేష్ కుమార్, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్రీడా పోటీల్లో మణుగూరు బీసీ వెల్ఫేర్ బాలుర పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**పినపాక/తరంగాలు:** ఎస్ జి ఎఫ్ మండల పాఠశాలల స్థాయి క్రీడా పోటీలను మణుగూరులోని జడ్పీహెచ్ఎస్ లో గురువారం, శుక్రవారం రెండు రోజులు నిర్వహించారు. ఈ మండల స్థాయి క్రీడా పోటీలలో మణుగూరు మండలంలో గల మహాత్మ జ్యోతిబాపూలే మణుగూరు బాలుర పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ క్రీడా పోటీలలో భాగంగా విద్యార్థులు కబడ్డీ, కోకో, వాలీబాల్,రన్నింగ్ విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధించారు. అంతేకాకుండా ఓవర్ ఆల్ ఛాంపియన్షిప్ ని కూడా పొందడం తో పాటు జోనల్ స్థాయిలో సెలెక్ట్ కావడం జరిగింది. బహుమతులు సాధించిన విద్యార్థులను ఖమ్మం జిల్లా కొత్తగూడెం బీసీ గురుకుల పాఠశాలల ఆర్ సి ఓ బ్యులారాణి మణుగూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి రజిని ప్రత్యేకంగా అభినందించారు. పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలన్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ,ద్వితీయ బహుమతులు పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు ,ఏటీపీ సుమలత, మరియు ఉపాధ్యాయ బృందము ఈ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల కేసముద్రం మండల కమిటీ ఎన్నిక



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు ఈరోజు ఆత్మీయ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ముందుగా మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళి అర్పించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్ లో సమావేశం నిర్వహించి కేసముద్రం మండల ఉద్యమకారుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా చాగంటి కిషన్,కార్య నిర్వాహక అధ్యక్షులుగా మాంకాల కట్టమల్లు,ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాదర్,కోశాధికారిగా దామెరకొండ ప్రవీణ్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. మరియు గౌరవ సలహాదారులుగా గుగులోతు దస్రు నాయక్,కన్న యాకయ్య,ఎడ్ల అశోక్ రెడ్డి,గుంజపొడుగు కొమ్మన్న,మోడం రవీందర్ గౌడ్,దార్ల రామ్మూర్తి,భట్టు శ్రీను,గంజి శ్రీనివాస్ రెడ్డి,ఎన్. అశోక్ స్టాలిన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా కొలిపాక వెంకన్న,పింగిలి శ్రీనివాస్,గంధసిరి సోమన్న, మోడెం వెంకటేశ్వర్లు,మంద భాస్కర్,చిన్నాల కట్టయ్య,కార్యదర్శులుగా దండు శ్రీనివాస్,చందా గోపి,నీలం యాకయ్య,శివారపు శ్రీధర్,తరాల సంపత్,కూన భద్రాద్రి, సభ్యులుగా వేల్పుల రేవంత్,బాలు మోహన్,గాండ్ల మలేంద్రం,నాయిని స్వామి,వేం నరసింహారెడ్డి,సోమారపు వెంకటయ్య,తుంపిల్ల వెంకన్న,వాంకుడోత్ సూర్య,జనిగల పరమేశ్వర్,కర్పూరపు మురళి,లింగాల పిచ్చయ్య,పోలు వెంకన్న,ఇమామ్ అలీ,వెంకట్ ఖన్నా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి...

**-ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్**



**తరంగాలు/పర్వతగిరి:** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి గ్రామపంచాయతీ వద్ద ఆశ కార్యకర్తలు,అంగన్వాడీలు, వివో అధ్యక్షులు ,మహిళా సంఘ సభ్యులు,గ్రామ ప్రజలతో గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్,ఎంపీఓ పాక శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు. అందులో భాగంగా శనివారం మంచినీటి క్లోరినేషన్,తడి,పొడి చెత్త సేకరణ దానివల్ల లాభాలు, ప్లాస్టిక్ నివారణ వల్ల లాభాలు, మన ఇల్లు మన గ్రామం, మన మండలం మన జిల్లా, మన దేశం స్వచ్ఛంగా మారుటకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని



అన్నారు. పరిశుభ్రమైన దేశంగా ప్రకటించుకోవడానికి అందరూ పాల్గొనాలని మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుటకై అహర్నిశలు శ్రమిస్తున్న సత్య సైనికులు అయినటువంటి గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, పాక శ్రీనివాసులు ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి రఘు, స్కూల్ హెడ్మాస్టర్లు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,సీసీ కాంతయ్య పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్ఏ శంకర్ నాయక్ కు పితృ వియోగం.

**-పరామర్శించిన కేసముద్రం మండల బిఆర్ఎస్ నాయకులు**





**తరంగాలు/ ప్రతినిధి,కేసముద్రం:** మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బాణోత్ శంకర్ నాయక్ గారి తండ్రి కేవ్లా నాయక్ (105) శనివారం మృతి చెందినారు. వీరి స్వగ్రామం తొర్రూరు మండలం ఊకల్ గ్రామం. కేవ్లా నాయక్, కు 5 గురు అన్న తమ్ములు, ముగ్గురు అక్కాచెల్లెళ్ళు, మరియు కేవ్లా నాయక్ గారికి 6 గురు మగ సంతానం 3 ఆడ సంతానం. శంకర్ నాయక్, కేవ్లా నాయక్ కి నాలుగవ సంతానం. శంకర్ నాయక్,మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా 2 సార్లు చేసారు. తండ్రి మరణం తో శంకర్ నాయక్ దుఃఖ సాగరంలో మునిగిపోయారు. కేవ్లా నాయక్,అంతిమ సంస్కారం ఆదివారం జరుగనుంది. ఇదిలా వుండగా కేవ్లా నాయక్,మృత దేహానికి మాజీ మంత్రి దయాకర్, రెడ్యానాయక్,పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీరి వెంట కేసముద్రం మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మాజీ జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్ పర్సన్ నీలం సువాసిని దుర్గేష్, సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు డాక్టర్ నజీర్ , ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, బుర్ర కుమార్ స్వామి, కొమ్ము రాహుల్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ టౌన్ అధ్యక్షుడు నల్ల కిరణ్, బండారి గోపి, శతకోటి నరేష్, సాయి, లింగాల పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం

**-తరంగాలు / సంగెం** మండలంలోని ఏల్గూర్ స్టేషన్, బిక్కోజినాయక్ తండ, జాటోత్ తండ, నర్సనగర్,తీగరాజుపల్లి, సోమ్లతండ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ చౌకీదారు గడపగడపకు బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. బిజెపి లో చేరండి దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం అవ్వండి ప్రతి బూత్ లో 200 మందిని చేర్పించండి సభ్యత్వం నమోదు కార్యక్రమం వేగవంతం చేయండని బూత్ అధ్యక్షులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భారతీయ జనతా పార్టీ మాజి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు రహమతుల్లా సంగెం మండల గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు మహెంధర్ నాయక్ రోట్టె రాంబాబు చందు తదితరులు పాల్గొన్నారు.





## లావుడియా బాలు అంతిమయాత్రలో పాల్గొన్న' రావుల హరీష్ రెడ్డి.



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
నెక్కొండ మండలం పత్తిపాక గ్రామం ఈరోజు లావుడ్యా తండ లో లావుడ్యా బాలు మరణించగా వారి అంతిమ యాత్రలో పాల్గొన్న నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్. పత్తిపాక మాజీ సర్పంచ్ సరిత. స్ టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్. గ్రామ పార్టీ అధ్యక్షులు ఉసిల్ల పాటి రాజు. ఉపాధ్యక్షులు లావుడియా సురేష్.వచ్యా నాయక్. బొల్లెబోయిన సురేష్. లావుడియా రమేష్. బొమ్మరబోయిన నగేష్. లావుడియా సామ్యానాయక్. లావుడియా తిరుమల్. తదితరులు పాల్గొన్నారు..

## వరద బాధితులకు నోట్ పుస్తకాలు, కంప్యూటర్ పంపిణీ చేసిన

### -రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్

**తరంగాలు/ పాలేరు ఆర్సీ:-**


ఖమ్మం పట్టణం నయాబజార్ కాలేజీలో తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో జరిగిన వరద బాధిత విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు వరదల కారణంగా కాలేజీలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారను తెలుసుకొని నోట్ పుస్తకాలు, కంప్యూటర్లను పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ సహాయం మరువలేనిది అని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు

# ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, టిటిడి మాజీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులను మోసం చేసి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీకి(అడల్ట్రేషన్) పాల్పడిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, టిటిడి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి తోపాటు అప్పటి ఆలయ ఈవో సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కేసముద్రం మండలానికి చెందిన పలువురు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులు కేసముద్రం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పవిత్ర క్షేత్రం తిరుమలతిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఎంతో ఇష్టమైన లడ్డును నైవేద్యంగా పెట్టడమే కాకుండా భక్తులకు ప్రసాదంగా అందిస్తుంటుం దని,శ్రీవారిని దర్శించుకునే భక్తులు తప్పకుండా లడ్డు ప్రసాదమును రుచిస్తుంటారని,ఇంటికి పట్టుకెళ్లి బంధువులకు, స్నేహితుల కు అందిస్తుంటారని,ఎంతో పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదాన్ని అనాదిగా ఎంతో నిష్టతో చేస్తుండగా ఈ లడ్డూ తయారీకి ప్రపంచ వ్యాప్తంగా పేటెంట్ హక్కులు కూడా ఉన్నాయ ని,అలాంటి పరమ పవిత్రత, ప్రత్యేకత కల్గిన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంను కేసముద్రం మండల స్వామివారి భక్తులము గత వైసీపీ ప్రభుత్వ హయంలో తాము సైతం శ్రీవారిని అనేకమార్లు దర్శించుకుని లడ్డు ప్రసాదము తీసుకున్నామనీ పోలీసులకు చేసిన ఫిర్యాదులో శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులు పేర్కొన్నారు. ఎంతో పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ ప్రసాదంను ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి , టిటిడి మాజీ చైర్మెన్ వై వి సుబ్బారెడ్డి లు కుట్రపూరితముగా తమ అధికారాన్ని ఆడుపెట్టుకొని టీటీడీ లాంటి పుణ్యక్షేత్రంలో ఎంతో ఖ్యాతి ఉన్న శ్రీవారి లడ్డూ ప్రసాదంలో స్వచ్ఛమైన నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వుతో తయారు చేసిన నెయ్యిని వినియోగించి దాని వాస్తవ స్వభావం,నాణ్యతను హానికరంగా చేసి, నాసిరకం నాణ్యతతో ఆహార కల్తీకి ( అడల్ట్రేషన్)




పాల్పడి అసురక్షితమైన లడ్డూ ప్రసాదం (ఆహారాన్ని) భక్తులకు విక్రయించి,కోట్ల మంది భక్తులను మోసం చేసి భక్తుల యొక్క మనోభావాలను దెబ్బతిసి, భక్తుల ఆరోగ్యంతో చెలగాటం ఆడినట్లు గా నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ రిపోర్టులు వివిధ పత్రికా,ప్రసార మాధ్యమాలలో చూసామని,దీంతో కేసముద్రం మండల కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వరస్వామి భక్తులమైన తాము తీవ్రమైన భయాందోళనకు గురి అయ్యామని, తమ మనస్సులు కలత చెందాయని, వారి యొక్క అనైతిక చర్యలవలన తమ మనోభావాలు దెబ్బతిన్నాయనీ,ఇదంతా వారు కుట్రపూరితముగా, ఉద్దేశపూర్వకముగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామీ వారి పుణ్య క్షేత్రాన్ని అపవిత్రం చేసి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న స్వామీ వారి ఖ్యాతిని, అపఖ్యాతిపాలు చేయాలనే దురుద్దేశంతో చేసనట్లుగా ఉన్నదనీ అందువల్ల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో స్వచ్ఛమైన నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వుతో తయారు చేసిన నెయ్యిని వినియోగించి దానివాస్తవస్వభావం,నాణ్యతను హానికరంగా చేసి, నాసిరకం నాణ్యతతో ఆహార కల్తీకి ( అడల్ట్రేషన్)

పాల్పడి అసురక్షితమైన లడ్డూ ప్రసాదం (ఆహారం) భక్తులకు విక్రయించి, కోట్ల మంది భక్తులను మోసం చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ,టిటిడి మాజీ చైర్మెన్ వై వి సుబ్బారెడ్డి,అప్పటి ఈవోల పై చట్టపరమైన చర్యలు తీసుకోని తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామీ భక్తులమైన మాకు తగిన న్యాయం చేయాలని కోరుతూ కేసముద్రం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వారిలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు తుంపిల్ల శ్రీనివాస్, ఓలం శ్రీనివాస్, మంచన శ్రీనివాస్,పాదిలనరసింహారెడ్డి,గాంతి వెంకట్ రెడ్డి, పోలేపల్లి యాకూబ్ రెడ్డి, బోగోజు నాగేశ్వర చారి,రడం వెంకన్న, జున్నుతుల దేవేందర్ రెడ్డి,శీలం సత్యనారాయణ, పరాంకుశం శ్రీహరి,లెంకల పెల్లి సంతోష్, కొత్తపెల్లి శేఖర్, ఉప్పునూతల నరేష్, మధుకర్, చింత కరుణాకర్, కంచు సురేందర్ తోపాటు పలువురు శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే దొంతి..





### -8 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
చెన్నారావుపేట మండలంలోని పదహారు చింతల తండా కు చెందిన దీపిక,మదన్ లకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అండగా నిలిచారు.పదహారు చింతల తండా గ్రామంలో ప్రేమోన్మాది నాగరాజు దాడిలో తల్లిదండ్రులు బాణోత్ శ్రీను సుగుణలను కోల్పోయిన పిల్లలు దీపిక మదన్ లకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అండగా నిలిచారు.ఆనాటి ప్రేమోన్మాది హత్యలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను పరామర్శించినపుడు ఇచ్చిన హామీని నెరవేర్చుకోవడం జరిగింది.సీఎం ఫండ్ నిధి నుండి 8 లక్షల రూపాయలను చెక్కు రూపములో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సర్వం కోల్పోయిన పిల్లలకు అందించారు.అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రులను కోల్పోయిన పిల్లల చదువులకు,వారి రక్షణకు ప్రభుత్వం భాద్యత తీసుకుని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పిస్తామని అన్నారు.పిల్లలకు భవిష్యత్తులో పై చదువుల నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.అనంతరం పిల్లలు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, స్థానిక నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు,ఏసీపీ కిరణ్ కుమార్.మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాణోత్ రమేష్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య,గౌడ్ మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్,మాజీ ఎంపీటీసీ జిల్లా మహిళ కార్యదర్శి రమాబాయి, మైబూసింగ్ రాథోడ్,మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్ నాయక్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్,నాయకులు లాల్ సింగ్ ధన్సింగ్ నాయక్ సూఖ్య శంకర్ కిషన్,మాణిక్యాం తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహ రావులు,వెంకన్న.యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫిర్యాదుతో ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్ ఆకస్మిక తనిఖీ



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**


మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ నందు గల యంజెపిటిబిసిడబ్ల్యూఆర్ బాలురా హాస్టల్ నీ విద్యార్థుల నుంచి ఫిర్యాదు చేయడంతో ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ విద్యార్థుల బోజనాలను పరిశీలించారు .అనంతరం ఫుడ్ మెనూ నీ పరిశీలించడం జరిగింది.. ఆహారంలో నాణ్యత లేకపోవడంతో వార్డెన్ పై సిబ్బందిపై .మీ పిల్లలకు ఐతే ఇలాగే పెడతారా అని మండిపడ్డారు. అనంతరం స్టోరూం లో కూరగాయలు నాణ్యత లేకపోవడంతో కాంట్రాక్టర్ కి కాల్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ సిఓ కి కాల్ చేసి వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలసి మాట్లాడుతూ మీరంతా క్రమశిక్షణతో ఉంటూ మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. ఇక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేయండి అంటూ విద్యార్థులకు వారి ఫోన్ నెంబర్ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ వైద్యాధికారిని డాక్టర్ గీత

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ లలితాదేవి ఆదేశం ప్రకారం గవర్నమెంట్ మేటర్నిటీ హాస్పిటల్ హనుమకొండ పరిధిలోని ఏరియాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ వైద్యాధికారిని డాక్టర్ గీత ప్రజలకు పిలుపునిచ్చారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ త్రాగునీరును వేడి చేసి,చల్లార్చి వడపోసుకుని త్రాగాలని,ప్రతి



ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు,ఇంటి చుట్టూ నీరు నిలువ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని ఆమె అన్నారు.ప్రభుత్వ ఆదేశానుసారము హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరంలో భాగంగా జరిగిన కుమార్ పల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 200 మంది ప్రజలకు చికిత్స అందించారు.మిగతా ఏరియాలలో జరుగు వైద్య శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ రామేశ్వరి, సూపర్వైజర్లు రమేష్,రాజేష్,ఏ ఎన్ ఎం అరుణ, ఆశా కార్యకర్తలు కోమల స్వప్న శ్రీలత పాల్గొన్నారు.

## పి.ఆర్.జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మి మొక్కలు పంపిణీ

**యాచారం తరంగాలు**


దసరా సంబరాలు చివరిరోజుకి చేరుకోగానే అందరికీ గుర్తుకువచ్చేది జమ్మిచెట్టు. దసరా సాయంత్రం వేళ జమ్మికొట్టి, ఆ చెట్టు ఆకులను బంగారంగా భావిస్తూ పెద్దల చేతిలో పెట్టి ఆశీస్సులు తీసుకుంటారు. చెట్లని దైవంగా పూజించి కొలుచుకోవడం హైందవ సంస్కృతిలో భాగం అని పి.ఆర్.జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవిందర్ గుప్త అన్నారు. పి.ఆర్.జి ఫౌండేషన్ కార్యాలయంలో జమ్మి మొక్కలు పంపిణీ చేశారు. పి.ఆర్.జి ఫౌండేషన్ సురేందర్ గుప్త, మాట్లాడుతూ ప్రతి మొక్క ఒక ఆక్సిజన్ సిలెండర్ వంటిదని, 'నా మొక్క, నా శ్వాస' నినాదంతో తమ ట్రస్ట్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. నానక్ నగర్, కొత్తపల్లి గ్రామస్తులకు జమ్మి మొక్కలు అందజేశారు. జమ్మి మొక్కలు కావలసిన వారు మా పి.ఆర్.జి ఫౌండేషన్ ను సంప్రదించాలని తెలిపారు.

# తిరుపతి లడ్డూలో జంతువుల నెయ్యి వాడకంపై విచారణ చేపట్టాలి

**-సనాతన ధర్మాన్ని కించపరిచేలా వ్యవహరించిన వారిని కఠినంగా శిక్షించాలి**

**-వీ హెచ్ పి వరంగల్ విభాగ్ సహ కారదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో జంతువుల కళేబరాల నుండి వచ్చిన నెయ్యితో లడ్డు ప్రసాదాన్ని తయారు చేసిన అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీ హెచ్ పి వరంగల్ విభాగ్ సహ కారదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.... తిరుపతి లడ్డూలో జంతువుల నెయ్యి వాడడం హిందువుల మనోభావాలను కించపరచడమే అని అన్నారు.ఆగమశాస్త్రం ప్రకారం తయారు చేయాల్సిన నైవేద్యం లడ్డూ ప్రసాదాల పవిత్రతను, హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి,ఈవో ధర్మారెడ్డి,కరుణాకర్ రెడ్డి లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీలో వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత



తిరుమల కొండపై అన్యమతస్తుల ప్రచారాలు,ఆర్టీసీ టికెట్స్ వెనుకాల జెరూసలేము అని ముద్రించడం,అన్యమతస్తులను ఆలయ ఉద్యోగాలలో నియామించడం,తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే అవకతవకలు అన్యమత ప్రచారాలపై ప్రశ్నించే స్వామీజీలపై ఆంక్షలు పెట్టడం వంటి విషయాలు ఉద్దేశపూర్వకంగా చేసినట్లు అర్థమవుతుందన్నారు. దేవుడికి పెట్టే ప్రసాదంలో జంతువుల కళేబరాలతో తయారు చేసే నెయ్యిని పెట్టారనడానికి బలమైన రుజువుగా ల్యాబ్ రిపోర్ట్ లు సైతం ఉన్నాయని... ఇది ఆనాడు వైయస్సార్ ప్రభుత్వం అనుసరించిన ధోరణికి కొనసాగింపుగా ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తుందన్నారు.సనాతన ధర్మాన్ని అపవిత్రం చేయాలని చూస్తున్న కొన్ని ప్రభుత్వాల విధానాలను అంతం చేయడం కోసం దేవాలయ నిర్వహణ కమిటీలు,హిందుత్వ సంఘాలు ముందుకు రావాలని వి హెచ్ పి విజ్ఞప్తి చేస్తుంది. కేవలం 320 రూపాయలకే కిలో స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఎలా వస్తుందని... ఈ విషయంలో ప్రభుత్వానికి , తిరుమల అధికారులకు కనీస పరిజ్ఞానం ఆలోచన లేవా అని ప్రశ్నించారు. భక్తులు సమర్పించే కానుకలతో దేవుడికి సమర్పించే నైవేద్యం, భక్తులకు ఇచ్చే ప్రసాదాన్ని కూడా నాసిరకంగా తయారు చేయడాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆనాడు ఏడుకొండలను రెండు కొండలు చేస్తామంటే వైయస్సార్ కి బుద్ధి చెప్పిన మాదిరిగానే హిందూ సమాజాన్ని ఏకం చేసి తిరుమల తిరుపతిని రక్షించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర అధ్యక్షులు కేసిరెడ్డి జైపాల్ రెడ్డి, కార్యదర్శి వెలగందుల రాజు, బజరంగ్ దళ్ మహానగర్ సంయోజక్ కొల్లూరి ఆదిత్య సాయి, హనుమకొండ ప్రకండ అధ్యక్షులు పెండ్లి సునంద్,కాజీపేట ప్రఖండ అధ్యక్షులు గన్ను రామానుజం, సహ కార్యదర్శి నాగుల ప్రసాద్, ఎడెల్లి సందీప్ రెడ్డి,అనుమాండ్ల శివకృష్ణ,మాదంశెట్టి సంపత్ తదితర విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నగరంలో సందడి చేసిన రామ్‌నగర్ బన్నీ



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

బుల్లితెర నటుడు ప్రభాకర్ తనయుడు చంద్రహాస్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'రామ్‌నగర్ బన్నీ.విస్మయశ్రీ,రిచా జోషి, అంబికా వాణి,రితూ మంత్ర కథానాయికలు. శ్రీనివాస్ మహత్ దర్శకుడు.మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మాతలు.వచ్చే నెలలో సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం చిత్ర యూనిట్ వరంగల్ లో సందడి చేశారు,ముందుగా ఓరుగల్లు ఇలవేల్పుల దైవం శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా హీరో హీరో చంద్రహాస్ మాట్లాడుతూ 'అమ్మానాన్నల సపోర్ట్ వల్లే నేనిక్కడున్నా. మా నాన్న ప్రభాకర్ పేరు నిలబెట్టేలా కష్టపడతా. 'రామ్‌నగర్ బన్నీ'గా మీ ముందుకు తొలిసారి రాబోతున్నా. ఇది అందరికీ కనెక్టయ్యే సినిమా. వచ్చే నెలలో సినిమాను విడుదల చేస్తాం. ఈ సినిమా వసూళ్లలో పదిశాతం వరద బాధితుల సహాయార్థం రెండు తెలుగు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు ఇవ్వాలని నిర్ణయించాం' అని తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు మూత్ర శాలలు నిర్మించండి

**-వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి కి వినతి పత్రం**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ని కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇచ్చిన అనంతరం డీ స్ పీ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మేకల సుమన్ మాట్లాడుతూ వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 5 ఎకరాల స్థలం కేటాయించి,అందులోనే శాశ్వతమైన అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో భవనం నిర్మించాలని,రాయపర్తి మండల కేంద్రంలో ప్రాథమిక హెల్త్ సెంటర్ లో పర్మినెంట్ డాక్టర్ ని,వైద్య సిబ్బందిని భర్తీ చేయాలని, రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మూత్రశాలలు వెంటనే నిర్మించాలని కలెక్టర్ ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మేకల సుమన్,జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి పొదిల సాయిబాబా,డీ ఎస్ పి జిల్లా నాయకులు రొడ్డ మురళి కృష్ణ,సిలువేరు రవి, దామెర శ్రవణ్, మంతెన బాబు, యాకుబ్,ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ స్టూడెంట్ యూనియన్ ఇంఛార్జి పురెల్ల విష్ణు,తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

# పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసిన అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ లో కొత్త గా వచ్చినటువంటి ప్రిన్సిపల్ జ్యోతి మేడం. మొదటిఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగా వచ్చినటువంటి ఉపాధ్యాయ బృందం' విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈ సమావేశంలో జ్యోతి మేడం. మాట్లాడుతూ పిల్లల ప్రతిభనుబయటికి తీసి ఆదర్శవంతంగా తయారు చేయడమే మా లక్ష్యం అని మాట్లాడడం జరిగింది . ఈ సమావేశంలో కొత్తగా వచ్చినటువంటి ఉపాధ్యాయులు ' తల్లిదండ్రులు వారి యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సిహెచ్ జ్యోతి. ఉపాధ్యాయులు రాజు, సధాకర్, అర్జున్ కుమార్, రవి ప్రసాద్, మహేందర్, రవి , పులిరాము, రాజేంద్రప్రసాద్, సూరిబాబు, మీనాకుమారి, షరీఫ్, యాకయ్య, మౌలాలి, సాయిబాబా, యాకుపాష, మంజుల, సురేష్, శంకర్, పావని ,రమ్య, రమేష్ ,అశోక్, పాల్గొనడం జరిగింది.

# చలో హైదరాబాదును జయప్రదం చేయండి

**-కే వి పి ఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

సెప్టెంబర్ 23న హైదరాబాద్ లో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ కోరారు.శనివారం హనుమకొండ రాంనగర్ లోని సంఘం జిల్లా కార్యాలయంలో దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంపత్ మాట్లాడుతూ 23న సంక్షేమ భవన్ ముందు హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే పెరిగిన ధరలతో విద్యార్థులకు మేస్,కాస్మోటిక్,చార్జీలు సరిపోవడం లేదని అన్నారు ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు హాస్టల్లో కనీస మౌలిక సదుపాయాలైన మంచినీరు, బాత్రూమ్స్,పడకగదులు, శిథిలావస్థలో ఉన్న స్లాబ్స్ పెచ్చులు పెచ్చు గా ఉడి నిద్రిస్తున్న విద్యార్థులకు ప్రమాదాలు జరిగే పరిస్థితి వసతులు సరిగాలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని




ఆవేదన వ్యక్తం చేశారు వర్షాకాలంలో కిటికీలకు, తలపులు, దోమతెరలు లేకపోవడం వల్ల దోమలు కుట్టి విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని ఆయన అన్నారు ఇప్పటికే చాలా హాస్టళ్లకు సొంత భవనాలు లేవని అద్దె భవనాల్లో ఇరికిరుకు గదుల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన చెందారు ప్రైవేటు భవనాలలో ఉన్న అన్నిటికి ప్రభుత్వం సొంత భవనాలు నిర్మించాలని ఆయన కోరారు కొన్ని హాస్టల్లో భవనాలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి ఊడుతున్నాయని, ప్రహరీలు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ధర్నా కార్యక్రమాన్ని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారుధర్నా కార్యక్రమాన్ని సంక్షేమ హాస్టల్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు ఇస్లావత్ రవీందర్ గుర్రం రాజు,రేణిగుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎజెండా అంశాలపై చర్చించిన కార్యవర్గం

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది.ఎజెండా అంశాలపై చర్చించిన కార్యవర్గం పలు నిర్ణయాలు తీసుకున్నారు.క్లబ్ అభివృద్ధి విషయంలో ప్రస్తుత భవనానికి అదనపు అంతస్థు నిర్మించాలని,నూతనంగా నిర్మించనున్న కాంపౌండ్ వాల్ కు టూవీలర్స్ పార్క్ చేసేలా 5 లేదా 6 ఫీట్ల రేకులు వేయాలని,ఏసీ హాల్ సౌండ్ ప్రూఫ్, ప్రెస్ మీట్ రూం రెనవేషన్ కంప్లీట్ చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన జనరేటర్ కొనుగోలు చేయాలని,3 గదులను త్వరిత గతిన నిర్మించాలని తీర్మాణించనైనది. స్పోర్ట్స్ మీట్ ముగింపు అట్టహాసంగా చేపట్టాలని తీర్మానించనైనది. నూతన నిర్మాణాలకు,ప్రస్తుత భవన మున్సిపల్ టాక్స్ 75 తగ్గించాలని తీర్మాణించి కార్పోరేషన్ మేయర్,కమీషనర్లను కలసి వినతిపత్రాలు అందించి, వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లకు సహాకారంతో టాక్స్ మినహాయింపు పొందాలని నిర్ణయించనైనది.ప్రధాన పత్రికలు,శాటిలైట్ ఛానళ్ల బ్యూరోలు,స్టాఫ్ రిపోర్టర్లు,ఎడిషన్ ఇంఛార్జ్ లు బదిలీపై వచ్చి సభ్యత్వంపై అప్లికేషన్ చేసుకుంటే పూర్వపరాలు పరిశీలించి నిబంధనల మేరకు ఉంటే అధ్యక్షుడి అనుమతితో నిఅవినీతి ఆరోపణలపై సభ్యత్వం తొలగించబడిన సభ్యుల సభ్యత్వాలను వారు నిర్దోషులుగా తేలే వరకు లేదా డబ్బులు తిరిగి చెల్లిస్తే మాత్రమే పునఃపరిశీలనకు అర్హత ఉంటుందని తీర్మాణించనైనది.ఇతర కార్యక్రమాలపై ఉదయం నుండి సాయంత్రం వరకు సుదీర్ఘంగా చర్చించిన కార్యవర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.


# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**ఆమనగల్లు తరంగాలు**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంగలి బాలకృష్ణ, భీమనపల్లి దుర్గయ్య, అవ్వారి శివలింగం, అప్పం శీను, మామిడి శెట్టి రవి, ఎంగలి రమేష్, పున్న వెంకటేష్ శ్రీను, గుజ్జరి శీను, అప్పి, వాసు, దోర్నాల ఐశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**-వర్ధన్నపేట మండల,పట్టణ, అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మైస సురేష్...**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :**

కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వర్ధన్నపేట మండల,పట్టణ, అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,మైస సురేష్ అన్నారు. ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ, అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మైస సురేష్ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం పదవులను సైతం త్యాగం చేసి,మాలి దశ ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచిన రాజకీయవేత్త ,తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల కోసం, పాటుపడిన ప్రముఖ సామాజికవేత్త కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పోశాల వెంకన్న, రైతు విభాగం నాయకుడు అనిమిరెడ్డి రామచంద్రారెడ్డి, ఐత సుధాకర్, రవీందర్ రెడ్డి, మల్లపాక సమ్మయ్య, కీమా నాయక్, చిట్టూరి రాజు, ఏకాంతం పాటు తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు...

# వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు కార్యాచరణ పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి





**-2024-25 వానాకాలం ధాన్య కొనుగోలు జిల్లా లక్ష్యం 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నులు కలెక్టర్**
**- జిల్లా వ్యాప్తంగా 203 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
**- రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద....**

తరంగాలు ప్రతినిధి /వరంగల్:
వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా
ఈ సంవత్సరంలో 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, 203 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు , టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో సన్నరకం ధాన్యం ఎక్కువ సాగుచేసారని తెలిపారు.ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ సీజన్లో ఏ గ్రేడ్ రకం క్వింటాలు ధాన్యానికి రూ.2320, కామన్ రకానికి రూ.2300 ప్రభుత్వం ధర నిర్ణయించిందని సన్నరకం ధాన్యానికి ప్రోత్సాహకం ఇస్తున్నందున అన్ని కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం గుర్తింపు కోసం గ్రెయిన్ కాలిఫర్స్(డయల్ మైక్రోమీటర్) అందుబాటులో ఉంచాలన్నారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం గుర్తింపులో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.
వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని, ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు.ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసే విధంగా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను , గ్రామాలలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం రాసులను వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి,జిల్లా పౌరసరఫరాల అధికారి ఉమారాణి, డిఎం సురేఖా, డిఆర్డీఓ కౌసల్య దేవి, డిసి ఓ నీరజ, డిఎఓ అనురాధ, జిల్లా తునికల కొలతల అధికారి రియాజ్, రైస్ మిల్లర్లు, గుత్తేదారులు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్ ను హైదారాబాద్ లోని గాంధీ భవన్ లో రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జఫర్గడ్ పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, జిల్లా పార్టీ నాయకులు గుజ్జరి రాజు, మండల పార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య, జఫర్గడ్ మాజీ ఎంపీపీ గాదేపాక అయోధ్య, జిల్లా నాయకులు మండల యాదగిరి,కుల్లా మోహన్ రావు, అన్నెపు అశోక్, బొమ్మినేని పెద్దిరెడ్డి, గండి రమేష్, రాజిరెడ్డి, శిరీష్ రెడ్డి గా తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి తాటికొండ రాజయ్య పరామర్శ



తరంగాలు ప్రతినిధి/ జఫర్ఘడ్
మండల కేంద్రం లోని కొనాయాచలం గ్రామనికి చెందిన సింగారపు వీరస్వామి ఇటీవల మరణించిగా లితెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి ఇంటికి వెళ్లి, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మారపాకలో ఆకుల కుమార్ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యలక్ష్మి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

**-ఐసిడిఎస్ సిడిపిఓ మమత.**


జగిత్యాల ప్రతినిధి, తరంగాలు
అంగన్వాడి కేంద్రాల్లో ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం ద్వారా గర్భవతులకు ఒక పూట పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని దీనిని గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల సిడిపిఓ మమత అన్నారు. పోషణ మాసం సందర్భంగా శనివారం ప్రాజెక్టు పరిధిలోని జగిత్యాల అర్బన్, రూరల్, రాయికల్,మేడిపల్లి మండలాలలోని అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో గర్భవతుల ఆహారము, ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ తక్కువ ధరలో ఎక్కువ పోషక విలువలు ఉండే ఆకుకూరలు,



కూరగాయలు,పప్పు దినుసులు, చిరుధాన్యాలు రోజువారి ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీకి 12 నుంచి 14 గ్రాముల హిమోగ్లోబిన్ ఉండాలని,10 నుంచి 12 కేజీల బరువు అదనంగా పెరగాలన్నారు ప్రతినెల క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు,బరువులు తూచుకోవాలన్నారు. తప్పనిసరిగా విశ్రాంతి తీసుకుంటూ ఐ ఎఫ్ ఏ మాత్రలు వేసుకోవాలన్నారు. అంగన్వాడీలో ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో భాగంగా రోజు భోజనం చేయాలని పాలు,గుడ్లు తప్పకుండా తీసుకోవాలని తల్లులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం,6 నెలలు దాటిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత తల్లులు,గర్భవతులు బాలింతలు పిల్లలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆర్థిక సహాయం

**-కుటుంబ భరోసా స్కీం ద్వారా 1,60,000/-రూపాయల చెక్కు స్వర్గస్తులైన ఫోటోగ్రాఫర్ కి అందచేయుత**



గూడూరు తరంగాలు సెప్టెంబర్ 21
గూడూరు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాశ్వత సభ్యుడు మట్రిమిట్ట గ్రామానికి చెందిన గుంటక వినయ్ పరమపదించినారు తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన స్కీము కుటుంబ భరోసా అనే పథకం ఈ పథకంలో చేరిన ప్రతి సభ్యుడు పది రూపాయల చొప్పున వసూలు చేసి స్వర్గస్తులైన సభ్యునికి 1,60,000/- రూపాయల చెక్కు,101వ చెక్కును అందజేయడం జరుగుతుంది అలా ఈరోజు గుంటక వినయ్ గారికి 1,60,/-000 రూపాయల చెక్కును అందజేయడానికి విచ్చేసిన మానుకోట జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నీలం రమేష్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మోజు వెంకన్న చారి మరియు జిల్లా కోశాధికారి గంగుల యాదగిరి ఆధ్వర్యంలో గూడూరు మండల అసోసియేషన్ అధ్యక్షులు చెన్నబోయిన లక్ష్మణ్ మండల గౌరవ అధ్యక్షులు లిబురగాని శ్రీరామ్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వెంకట్ మండల కోశాధికారి ముదురుకోల ప్రభాకర్ మండల గౌరవ సలహాదారులు లాల్ సింగ్

# దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

మద్రిగూడ సెప్టెంబర్ 21 తరంగాలు
దామెర భీమనపల్లి పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం ప్రతి నెల మూడవ శనివారం నాడు ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్ అధ్యక్షతన ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మల్లమ్మ విచ్చేశారు. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. విద్యార్థుల విద్యా ప్రగతికి సంబంధించిన అంశాలపై తల్లిదండ్రుల ముందే విద్యార్థులతో ప్రదర్శన ఇప్పించారు. ఈ



సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం తల్లిదండ్రులతో పలు అంశాలపై చర్చించి మాట్లాడారు. జ్వరాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పాఠశాల విద్యార్థుల విద్య పురోగతి గురించి, సాయంత్రం ట్యూషన్ ఏర్పాటుపై, సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలపై, పాఠశాలలో మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ప్రధానోపాధ్యాయుడు ఉదా వత్ లచ్చిరాం మాట్లాడుతూ తల్లిదండ్రుల నుంచి అభిప్రాయం సేకరించారు. అలాగే త్వరలో దాతల సహకారంతో పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డ్, షూ అందజేస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు.చివరగా ఉపాధ్యాయులు రూపొందించిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ ను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించారు.ఈ పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఉపాధ్యాయులు వై మంజులత, కొండ శ్రీను,వాలంటరీ అమీనా, తల్లిదండ్రులు రమేష్, జిల్లా శంకర్, నడిమింటి జంగయ్య, రవి, జిల్లా సురేష్, పెంటయ్య, వెన్నెల, సోనీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మెగా ఫ్యాన్స్‌కి అప్‌డేట్..

# దసరాకి 'గేమ్‌ఛేంజర్' టీజర్.?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఫ్యాన్స్‌తో పాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో గేమ్‌ఛేంజర్ ఒకటి. టాలీవుడ్? స్టార్? హీరో రామ్? చరణ్ తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో ఈ సినిమా రానుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాను 2024 క్రిస్మస్?కు రిలీజ్ చేస్తామని నిర్మాత దిల్?రాజు గతంలోనే ప్రకటించారు. విఉడఅనౌన్స్‌మెంట్ వచ్చింది కానీ ఈ సినిమా ప్రమోషన్స్ అయితే ఇప్పటివరకు స్టార్ట్ అవ్వలేదు. అప్పుడెప్పుడో ఫస్ట్ సింగిల్ విడుదల చేసిన మేకర్స్ రీసెంట్‌గా సెకండ్ సింగిల్ విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. అయితే అప్‌డేట్ అయితే ఇచ్చారు కానీ సాంగ్‌ను మాత్రం విడుదల చేయలేదు. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ టీజర్‌కు సంబంధించి సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీ టీజర్‌ను దసరా కానుకగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే మెగా ఫ్యాన్స్‌కు పండగ అని చెప్పుకోవచ్చు. కాగా దీనిపై వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ మూవీలో సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరాయ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# నటీమణులు ధైర్యంగా ఉండాలి

-పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలి

-నటి ఐశ్వర్య రాజేశ్

జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ వైరల్‌గా మారిన తరుణంలో చిత్ర పరిశ్రమలో వేధింపులపై నటి ఐశ్వర్య రాజేశ్ స్పందించారు. నటీమణులు ధైర్యంగా ఉండాలని తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. నేను చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి దాదాపు 12 ఏళ్లు అవుతోంది. కాలానుగుణంగా ఎన్నో మార్పులు జరిగాయి. చిత్ర పరిశ్రమలో నేను ఎలాంటి వేధింపులు ఎదుర్కోలేదు. వేధింపులకు పాల్పడిన దోషులకు సరైన శిక్ష పడాలి. చిత్ర పరిశ్రమకు సంబంధించి మహిళలకు నేను ఇచ్చే సలహా ఒక్కటే. మీరు ధైర్యంగా ఉండండి. చొరవ తీసుకోవాలని ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే స్పందించండి. గట్టిగా మీ స్వరాన్ని వినిపించండని తెలిపారు. అవుట్‌డోర్ షూట్స్‌కు వెళ్లినప్పుడు సరైన వసతుల్లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని.. టాయిలెట్స్ కూడా సరిగ్గా ఉండటం లేదని ఆమె వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఏడేళ్లపాటు శ్రమించి జస్టిస్ హేమ కమిటీ ఓ నివేదికను సిద్ధం చేసింది. మలయాళ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వర్కింగ్ కండీషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం వంటి అంశాలను అధ్యయనం చేసిన కమిటీ.. కాస్టింగ్ కౌచ్ మొదలు వివక్ష వరకు మాలీవుడ్‌లో మహిళలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఇదేతరహా కమిటీని అన్ని చిత్ర పరిశ్రమల్లో ఏర్పాటుచేయాలని నటీనటులు కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే నటి రోహిణి అధ్యక్షతన కోలీవుడ్‌లో ఓ కమిటీ ఏర్పాటు అయింది. వేధింపులు ఎదురయ్యాయని ఎవరైనా తమ వద్దకువస్తే.. ఆ ఫిర్యాదును సైబర్ పోలీస్ విభాగానికి అందజేస్తామని రోహిణి తెలిపారు. దోషిగా తేలినవారిని దాదాపు ఐదేళ్లు కోలీవుడ్ నుంచి బ్యాన్ చేస్తామని అన్నారు.





# ప్రేమ, పెళ్లి రూమర్స్ పై శ్రీలీల రియాక్షన్ ఇదే

టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ శ్రీలీల. పెళ్లి సందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ.. ధమాకా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఈ అమ్మడుకు తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. గతేడాది ఏకంగా అరడజను చిత్రాలను ప్రకటించింది.కానీ కొన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉంటుంది శ్రీలీల. ఈ ఏడాది చివర్లో గుంటూరు కారం చిత్రంలో కనిపించిన శ్రీలీల ప్రస్తుతం.. పవన్ కళ్యాణ్ జోడిగా ఉస్తాద్ భగత్ సింగ్ మూవీలో నటిస్తుంది. ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.అలాగే నితిన్ సరసన రాబిన్ హుడ్ చిత్రంలో నటిస్తుంది. తాజాగా ఓ చిట్ చాట్ లో పాల్గొన్న శ్రీలీల తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న రూమర్స్ పై స్పందించింది. కొన్నాళ్లుగా ఆమె తన స్నేహితుడితో ప్రేమలో ఉందనే వార్తలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి.ఈ క్రమంలోనే శ్రీలీల మాట్లాడుతూ.. తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న వార్తలు అవాస్తవమని.. ప్రస్తుతం తన దృష్టి మొత్తం చదువు, సినిమాలపైనే ఉందని తెలిపింది. చదువు మధ్యలో ఉన్నప్పుడు ఇండస్ట్రీలో అడుగుపెట్టానని తెలిపిందిఅందుకే ముందుగా చదువు పూర్తి చేయాలని అనుకుంటున్నానని.. త్వరలోనే స్టడీ కంప్లీట్ చేసి ఆ తర్వాత సినిమాలపై ఫోకస్ చేస్తానని తెలిపింది. ప్రస్తుతం తనకు ఖాళీ సమయం లేదని.. చదువు, నటన తప్ప మరో ఆలోచన లేదని చెప్పుకొచ్చింది.



# ఎన్టీఆర్ 'దేవర' నుంచి మరో ట్రైలర్.?

నందమూరి అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం దేవర. టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'అరవింద సమేత వీర రాఘవ' వంటి బ్లాక్ బస్టర్ తరువాత ఎన్టీఆర్ సోలోగా వస్తుండటంతో ఈ మూవీపై ఇటు టాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా వైడ్‌గా భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేయగా.. రికార్డు వ్యూస్‌తో యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమా నుంచి మరో ట్రైలర్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను సెప్టెంబర్ 22న మేకర్స్ భారీ ఎత్తున్న ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వేడుకలోనే చిత్రబృందం రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఇండియన్ టాప్ దర్శకులు రాజమౌళితో పాటు త్రివిక్రమ్, సలార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ రాబోతున్నట్లు తెలుస్తుంది

# రొమాంటిక్ కామెడీ మూవీగా రాజసాబ్

## చిత్ర విశేషాలు పంచుకున్న మాళవిక



వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ ప్రస్తుతం 'రాజాసాబ్'తో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో సిద్ధమవుతోన్న ఈ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఇందులో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమారి తదితరులు ఆడి పాడనున్నారు. తాజాగా ఈ సినిమా గురించి మాళవిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తన తాజా చిత్రం 'యుధ్రా' ప్రచారంలో పాల్గొన్న ఆమె 'రాజాసాబ్' షూటింగ్‌పై ఓ అప్‌డేట్ ఇచ్చారు. రాజాసాబ్ రొమాంటిక్ కామెడీగా రానుంది. నేను ఈ చిత్రంతో తెలుగు పరిశ్రమలో అడుగుపెట్టబోతున్నందుకు ఆనందంగా ఉంది. ఇప్పటివరకు సరైన స్క్రిప్ట్ కోసం ఎదురుచూశాను. ఇందులో నా పాత్రకు ప్రాధాన్యం ఉంది. ఇలాంటి సినిమాలో అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా ఇది ముస్తాబవుతోంది. ప్రస్తుతం సగం షూటింగ్ పూర్తయింది. ప్రభాస్ ఇంటి భోజనానికి ఎవరైనా ఫిదా కావాల్సిందే. భోజనమంటే ఏదో ఒక కర్రీ, బిర్యానీ తెప్పించడం కాదు.. ఏకంగా పెద్దపెద్ద పాత్రల్లో ఒక గ్రామానికి సరిపోయేంత ఆహారాన్ని ఏర్పాటుచేస్తాడు. ఇప్పటివరకు నేను అలాంటి రుచికరమైన ఆహారాన్ని తినలేదు అంటూ ప్రభాస్‌పై మాళవిక ప్రశంసలు కురిపించారు. 'రాజాసాబ్' విషయానికొస్తే.. యూవీ క్రియేషన్స్ పతాకంపై ఇది రానుంది. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో హారర్ ఎలిమెంట్స్‌తో తీర్చిదిద్దుతున్నట్లు టాక్. ఇప్పటివరకూ ప్రభాస్ చేయని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. అంతేకాదు, మూవీ విజువల్ వండర్‌లా ఉంటుందని నిర్మాత ఓ సందర్భంలో తెలిపారు. 'బాహుబలి' తర్వాత భారీ బ్జడెట్ చిత్రాల్లో కనిపించిన ప్రభాస్ పాత్ర ఇందులో రిఫ్రెషింగ్ ఉంటుందని, అభిమానులను ఎంటర్‌టైన్ చేస్తుందని ఆయన అన్నారు. ఈ సినిమా వచ్చే ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**